


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 20-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 86 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గెలుపు ఏకపక్షం కావాలి

- ఎన్నికలకు క్యాడర్ సిద్ధంగా ఉండాలి
- అభ్యర్థులను ముందే ప్రకటిస్తాం
- టీడీపీ రాకుంటే పేదల సంక్షేమం నిలిచిపోతుంది
- సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి: వచ్చే సార్వత్రిక ఎన్నికలకు అభ్యర్థులను ముందే ప్రకటించనున్నట్లు తెలుగు దేశం అధినేత, సీఎం చంద్రబాబు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు. చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో గెలుపు ఏకపక్షం కావాలని ఆకాంక్షించారు. 'మళ్లీ టీడీపీ రావాలి' అనే నినాదం మార్మోగాలని, మళ్లీ రాకుంటే అభివృద్ధి ఆగిపోయి, పేదల సంక్షేమం నిలిచిపోతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పార్టీ నేతలతో ఆయన బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఎక్కడా భేషజాలకు పోకూడదని, గ్రూపు విభేదాలు విడనాడాలని హితవు పలికారు. అన్ని అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం ఆధిక్యత భారీగా పెరగాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి తరువాయి 2లో..

## 'ఏపీలో ధృతరాష్ట్ర పాలన'




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతి రాజ్యమేలుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. విశాఖపట్నంలో రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ..

తరువాయి 2లో..

## జీఎస్ఎల్వీ ఎఫ్ - 11 సక్సెస్

### గగనతల సమాచార మార్పిడి సులభతరం

### పరస్పరం అభినందనలు తెలుపుకున్న శాస్త్రవేత్తలు



శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బుధవారం ఇస్రో చేపట్టిన జీఎస్ఎల్వీ ఎఫ్-11 ప్రయోగం విజయవంతమైంది. జీఎస్ఎల్వీ ఎఫ్-11 వాహక నౌక.. జీశాట్ 7ఏ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లి భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ఛైర్మన్ శివన్ ప్రకటించారు. ప్రయోగం విజయవంతంపై ఇస్రో శాస్త్రవేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ పరస్పరం అభినందనలు తెలుపుకొన్నారు.

జీశాట్ 7ఏ ఉపగ్రహం బరువు 2,250 కిలోలు. 8 ఏళ్లపాటు ఈ ఉపగ్రహం సేవలందించనుంది. జీశాట్ 7ఏ.. భారత్ పంపిస్తున్న 35వ సమాచార ఉపగ్రహం. దేశీయ కమ్యూనికేషన్ ఉపగ్రహంగా దీన్ని రూపొందించారు. క్రయోజనిక్ ఇంజన్ కలిగిన నాలుగోతరం వాహకనౌక జీఎస్ఎల్వీ ఎఫ్11. జీశాట్ 7ఏ ఉపగ్రహాన్ని సైనిక సమాచార ఉపగ్రహంగా ఇస్రో పరిగణిస్తోంది. భారత వాయుసేనకు 70శాతం, సైన్యాకు 30 శాతం ఇది ఉపకరించనుంది. జీశాట్ 7ఏ ప్రయోగంతో వైమానికదళ కమాండ్ సెంటర్లకు కొత్త జవసత్వాలు రానున్నాయి. కేయూ బ్యాండ్ ద్వారా రాడార్ల కంటే శక్తిమంతమైన సిగ్నళ్లను ఇది అందించనుంది. ఈ సిగ్నళ్లు ప్రధానంగా విమానాలకు ఉపకరించనున్నాయి. దీంతో గగనతలంలో రెండు విమానాల మధ్య సమాచార మార్పిడి సులభతరం కానుంది.

### ఇస్రో శాస్త్రవేత్తలకు జగన్ అభినందనలు

**ఇస్రో చేపట్టిన జీఎస్ఎల్వీ ఎఫ్-11 ప్రయోగం విజయవంతమైన సందర్భంగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు చేసి విజయాలు సాధించాలని ఆకాక్షించారు.**

## మూడేళ్లలో సిరిసిల్లకు రైలు

- రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్ల ప్రజలే..
- విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి
- గుణాత్మక మార్పు దిశగా ప్రయత్నాలు
- తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్



సిరిసిల్ల: ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనను అఖండ మెజారిటీతో గెలిపించిన సిరిసిల్ల ప్రజలకు తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. తనకంటూ రాష్ట్రంలో ఒక గుర్తింపు, రాజకీయంగా ఉనికి లభించిందంటే దానికి సిరిసిల్ల ప్రజలే కారణమన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారిగా సిరిసిల్ల చేరుకున్న కేటీఆర్‌కు తెరాస నేతలు, కార్యకర్తలు తరువాయి 2లో..




## అసెంబ్లీ స్థానాల పెంపు సాధ్యం కాదు

### - జనాభా లెక్కల ప్రకారమే అసెంబ్లీ సీట్ల పెంపు ఉంటుంది

### - స్పష్టంచేసిన కేంద్రం

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల పెంపు ఇప్పట్లో సాధ్యం కాదని కేంద్రం మరోసారి స్పష్టంచేసింది. రాజ్యాంగంలోని 170 (3)వ అధికరణం ప్రకారం 2026 తర్వాత సేకరించే తొలి జనాభా లెక్కల ప్రకారమే అసెంబ్లీ సీట్ల పెంపు ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో ఎంపీ సుజనాచౌదరి అడిగిన ప్రశ్నకు హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారం లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

రాష్ట్ర విభజన తర్వాత తరువాయి 2లో..

## మంత్రి అచ్చెన్నాయుడు వేధింపులు తాళలేకున్నాం

- జన్మభూమి కమిటీలదే ఇష్టారాజ్యం
- ప్రజా సంకల్పయాత్రలో జగన్‌కు విన్నపాలు
- నేనున్నానంటూ భరోసానిచ్చిన వైఎస్ జగన్



టెక్కలి: మంత్రి అచ్చెన్నాయుడు వేధింపులకు అంతే లేదని, తమకు ప్రభుత్వ పథకాలేవీ దక్కనీయకపోగా, సరుగుడు తోటలు తగలబెట్టి ఆస్తినష్టం కలిగించారని జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి యంకన్నపేట గ్రామస్తులు తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 325వ రోజు టెక్కలి నియోజకవర్గానికి చేరుకుంది. కోటబొమ్మాళి మండలంలోని కొబ్బరిచెట్లపేట శివారులోని శిబిరం నుంచి యాత్ర ప్రారంభించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నానని, అందుకే ఎలాంటి రిమార్కు లేకున్నా తన ఉద్యోగం తొలగించారని పాదయాత్రలో వైయస్ జగన్‌ను కలిసిన యంకన్నపేటకు చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పెంటమ్మ తెలిపారు.

తనను తిరిగి తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించినా అధికారులు పట్టించుకోవడం లేదని విపక్షనేతకు పెంటమ్మ ఫిర్యాదు చేశారు. ఈ యాత్రలో ఫిర్యాదులు విన్న వైఎస్ జగన్ స్పందిస్తూ ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రానున్నది రాజన్న రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలు సంక్షేమ పథకాల అమలుతో సుఖసంతోషాలతో ఉంటారని నీకేకష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.

శిబిరం వద్దకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు. అభిమానులు జగన్నకు మంగళనీరాజనాలు పలికారు. యాత్రకు అన్ని వర్గాల ప్రజల సంఘీభావం తెలిపారు. పాదయాత్ర ప్రారంభంలో వైయస్ జగన్‌ను కలిసి పార్టీలో పలువురు టీడీపీ నాయకులు చేరారు.

కోటబొమ్మాళి మండలం ఆర్.హెచ్.పురం మాజీ సర్పంచ్‌లు యెన్ని జ్యోతి, తరువాయి 2లో..

## ఐటీ రంగంలో అద్భుత అవకాశాలు

### - ఆరు ఐటీ కంపెనీలు ప్రారంభించిన ఐటి మంత్రి లోకేశ్

### - 500 మందికి ఉద్యోగావకాశాలు



అమరావతి: గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఆరు ఐటీ కంపెనీలను మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. ఇక్కడి ఇన్ఫోసైట్ భవనంలో ఈ కంపెనీలు ఏర్పాటయ్యాయి. ఒకే చోట 500 మందికి ఈ కంపెనీలు ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ఆరు ఐటీ కంపెనీలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలో అన్ని చోట్లా భారతీయ ఐటీ నిపుణులు ఉన్నారని, అందులో ఎక్కువ మంది రాష్ట్రానికి చెందిన వారే తరువాయి 2లో..



# అటవీ రేంజ్ కార్యాలయానికి బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ ఫోర్స్ మంజూరు

- అటవీ రేంజ్ అధికారి బీవీ రమణ
- రంగు రాళ్ళ మట్టి తవ్వకంలో నానాజీ అనే వ్యక్తిని అరెస్టు చేసిన అటవీశాఖ
- 6.30 ఘ.మీ. మట్టి స్వాధీనం
- అటవీ సంపద దొంగలించే వారిపై కఠిన చర్యలు

నర్సీపట్నం : నర్సీపట్నం అటవీ రేంజ్ కార్యాలయానికి డివిజనల్ అటవీ శాఖ అధికారి వారు బేస్ క్యాంపు, స్ట్రైకింగ్ ఫోర్స్‌లను మంజూరు చేసినట్లు నర్సీపట్నం అటవీ రేంజ్ అధికారి బి.వి.రమణ తెలిపారు. దీని మూలంగా అటవీ ప్రాంతంలో నిఘా మరింత మెరుగుపరిచి అటవీ సంపదను రక్షించేందుకు వీలుపడుతుంది అన్నారు. ఎవరైనా అటవీ భూమి లో ప్రవేశించి చెట్లను నరకడం, భూమిని తవ్వి రంగు రాళ్ళు మట్టి సేకరించడం, లేదా తరలించడం చేసినట్లయితే అటవీ పరిరక్షణ చట్టం ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎంతటివారినైనా పోలీసు వారి సహకారంతో అరెస్టు చేసి తగిన శిక్ష పడేటట్లు చేస్తామని హెచ్చరించారు. డిసెంబరు 18 వ తేదీన నానాజీ అనే వ్యక్తిని పోలీసుల సహకారంతో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్లు నర్సీపట్నం ఫారెస్ట్ రేంజ్ అధికారి తెలిపారు. మామిడి తోటలో నిల్వచేసిన 6.3 మనకు మీటర్ల మట్టిని స్వాధీనం చేసుకొని రేంజ్ కార్యాలయానికి తరలించారు. మూడు రోజుల ముందు15వ తేదీ తెల్లవారుజామున కొంతమంది గుర్తుతెలియని



వ్యక్తులు గొలుగొండ మండలం సాలిక మల్లవరం అటవీ భూమిలో రంగురాళ్ల కొరకు గొయ్యి తీశారని తెలిసి వెంటనే ఫారెస్ట్ రేంజ్ అధికారి, వారి సిబ్బంది ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించగా గొయ్యి తీసి ఉండడం గమనించామన్నారు. చుట్టు ప్రక్కలనున్న గ్రామాల వారిని వాకబు చేశామని దర్యాప్తు ప్రకారం నర్సీపట్నం మండలం బయపురెడ్డిపాలెం వద్ద గల ఒక మామిడి తోటలో మట్టిని నిల్వ చేసి ఉన్నట్లు కనుగొన్నామన్నారు. ఆ తోటలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న నూతు సత్యనారాయణ నుండి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయడం జరిగిందన్నారు.

ఆ తోటను తుమ్మపాల వెంకటసూర్యసన్యాసిరావు అలియాస్ నానాజీ అనే అతను లీజుకు తీసుకున్నట్లు తెలిసిందన్నారు. ఆ క్రమంలో మరింత విచారణ చేయగా నానాజీ సాలిక మల్లవరం గ్రామానికి చెందిన కొల్లాన కొండలరావు, నర్సీపట్నానికి చెందిన భాస్కరరావు అనే ఇద్దరు వ్యక్తులతో పదిహేను రోజులుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు, ఇరువురు వ్యక్తులు నానాజీ తోటలో మట్టిని నిల్వ చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిసిందన్నారు. నర్సీపట్నం రేంజ్ అధికారి వారు గొలుగొండ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ వారిని సంప్రదించి వారి సహకారంతో డిసెంబర్ 17వ తేదీన నానాజీ ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నానాజీ వద్ద స్టేట్మెంట్ను రికార్డు చేసి తిరిగి పోలీసువారికి అప్పగించినట్లు రేంజ్ అధికారి తెలియజేశారు.

# పోటీ పరీక్షలకు చిట్కాలు ఇవే!

## జిల్లా కలెక్టర్ సూచన



విజయనగరం : ప్రణాళిక, సాధన, టైమ్ మేనేజ్‌మెంట్ చేసిన వారు మాత్రమే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. బుధవారం బస్టాండ్ సమీపంలో ఉన్న ఎయిమ్స్‌స్టడీ సర్కిల్ సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుల్ పోటీ పరీక్షల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ పోటీ పరీక్షల్లో విజయం సాధింఏందుకు కృతనిశ్చయంతోఉండాలన్నారు. ఫిజికల్, మెంటల్ స్టామినాతో టైమ్‌ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్ష్యాలను నిర్ధేశించుకుని క్రమ శిక్షణతో రోజుకు 18 గంటలు చదివే విధంగా ప్రణాళిక తయారుచేసుకోవాలన్నారు. ఒఎస్‌డి రామ్ మోహనరావు మాట్లాడుతూ అవకాశాలు చాలా అరుదుగా వస్తాయని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. పట్టుదలతో ఉద్యోగం సాధించాలన్నారు. ఐక్యూ కంటే సంకల్పం గొప్పదని అన్నారు. సోషల్ వెల్ఫేర్ డి.డి.కె.సునీల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 161 మందికి శిక్షణ ఇవ్వడానికి మూడు కోచింగ్ సెంటర్లు కేటాయించామన్నారు. సాహితీ కోచింగ్ సెంటర్‌కు 40, ఎయిమ్‌ఎసకు 81, ఆర్.ఎస్ అకాడమీకి 40 మంది ఉన్నారని తెలిపారు.

శిక్షణలో ఒక్కక్కరికి 8 వేల రూపాయలు చెల్లిస్తున్నామని ప్రతి విద్యార్థికి 3 వేల రూపాయలు తన ఖర్చుల నిమిత్తం ఇస్తున్నామని తెలిపారు. ఉచిత మెటీరియల్ కూడా అందిస్తున్నామన్నారు.

# పేదలకు సేవచేయడమే క్రిస్మస్ సందేశం

## మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్


విజయనగరం : పేదలకు సేవచేయడం ద్వారానే పరమార్థం వస్తుందని అదే క్రిస్మస్ సందేశమని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ అన్నారు. కాటవీది అంగన్వాడీ కేంద్రంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కమిషనర్ టి.వేణుగోపాల్ మాట్లాడుతూ శాంతి, సంతోషానికి చిహ్నంగా క్రిస్మస్ పండుగను నిర్వహిస్తారన్నారు.

భారత దేశంలో అన్ని మతస్థుల పండగలను ఘనంగా నిర్వహించు కుంటూ భిన్నత్వంలో ఏకత్వంతో భారతీయులందూ సోదరభావంతో జీవిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకగ్రతతో చదవాలి



విజయనగరం : విద్యార్థులు భయంతో కాకుండా ఏకగ్రతతో చదివి భయాన్ని వీడి పరీక్షలు రాస్తే మంచిఫలితాలు సాధించవచ్చునని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ అన్నారు. బుధవారం కస్పా, కంటోన్మెంట్, బిపిఎం స్కూల్స్‌లో మంచి ప్రతిభ కనబరుస్తున్న 115 విద్యార్థినీ, విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, ఆయన మిత్రబృందం స్టడీమెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ టి.వేణుగోపాల్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు అంటే సర్వసాధారణమని, విద్యార్థులెవ్వరూ భయపడవలసిన అవసరం లేదన్నారు. మామూలుగా వారు పాఠశాలల్లో పరీక్షలకు ఎలా హాజరవుతారో అదేవిధంగా పబ్లిక్ పరీక్షలకు హాజరైతే సరిపోతుందన్నారు. ప్రతీ విద్యార్థికి 10వ తరగతి పరీక్షలు వారి జీవితంలో టర్నింగ్‌పాయింట్ అన్నారు. పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్నేహితులు శేషుబాబు, రూపవతి, వేణు, నందన రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్యాక్‌లాగ్ పోస్టుల్లో అభ్యంతరాలుంటే తెలపండి

విజయనగరం : జిల్లాలో ఖాళీగా ఉన్న ఎస్.సి, ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీల్లో మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసిన తాత్కాలిక జాబితా అందుబాటులో ఉందని జిల్లా కలెకట్రు ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. జూనియర్ సహాయకులు కమ్ టైపిస్ట్ ఎస్సీ.5, జూనియర్ సహాయకులు ఎస్సీ.5. జూనియర్ అకౌంట్ ఎస్సీ, 2, ఎస్టీ ఒకటి, మొత్తం 14 మంది అభ్యర్థుల జాబితా కలక్టరేట్ మరియు, సాంఘీక సంక్షేమ శాఖ కార్యాలయం అలాగే ఐటిడిఎ కార్యాలయంలో ఉంచామని తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే కార్యాలయం పనివేళల్లో జనవరి 03వ తేదీలోగా తగు కారణాలతో తెలపాలని సూచించారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించండి: వైయస్సార్ సీపి నేత : చిన్నశ్రీను



విజయనగరం : ఫెతాయ్ తుఫాన్‌లో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకొని పంట నష్ట పరిహారం చెల్లించాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్నశీను) ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గుర్లమండలంలోని గుర్ల, గుజ్జింగవలస గ్రామాలలో తుఫాను బాధిత ప్రాంతాలలో ఆయన పర్యటించి నీట మునిగిన పంటచేలను చూచి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుండి వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తుఫాను వలన వరిపంటతో పాటు ప్రత్తి, మొక్క జొన్న , కూరగాయల పంటలు నీట మునిగాయన్నారు. బొప్పాయి, అరటి వంటి తోటలు నేలకూలి. రైతులకు తీరని నష్టం కలిగించిందన్నారు. నీట మునిగిన వరిచేలు ధాన్యం రంగుమారినందున రైతు నష్టపోకుండా తడిచిన రంగుమారిన ధాన్యంను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనాలిన ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా తీర ప్రాంతాలలోగల మత్స్యకారుల బోటులు గల్లంతయినందున జిల్లా యంత్రాంగం మత్స్యకారులను ఆదుకోవాలని శ్రీనివాసరావు కోరారు.వందలాది గొర్రెలు, మేకలు, పశువులు మృత్యుబారిన పడ్డాయని వాటి పెంపకం దారులను ఆదుకోవలసిన బాద్యత ప్రభుత్వంపై ఉందని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తుఫాన్‌లో నష్టపోయిన రైతులకు, పండ్ల తోటల యజమానులకు , పశువుల పెంపకం దారులు, మత్స్య కారులకు నష్టపరిహారం అందేటట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై వత్తిడి తెస్తుందన్నారు.తుఫాన్ బాధిత ప్రాంతాలలో మజ్జి శ్రీనివాసరావుతో పాటు మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కె.వి.సూర్యనారాయణరాజు(పులిరాజు), డిసిఎం.ఎస్.ఛైర్మెన్ ఎస్.వి.రమణరాజు, మాజీ ఎం.పి.పి. అట్టాడ రామకృష్ణ,శీర అప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాశినాయుడు తదితరులు పర్యటించారు.

## భయాందోళనలో కాత్రేనికోన ప్రజలు

కాత్రేనికోన : పెథాయ్ తుఫాను నుండి బయట కుండానే వరసగా రానున్న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అసలే తీరప్రాంత మండలం కాత్రేనికోన ప్రకృతి వైపరిత్యాలు సంబవిస్తే తమ పరిస్థితి ఏమిటన్న భయం ప్రజల్లో ఉంది. అయితే ఈ వరస తుపాను లు వేధింపులు రైతులకు తప్పడం లేదు. ఇప్పటికే కాత్రేనికోన మండలం లో రైతులు నష్టపోయారు. అలాగే నిత్యావసర వస్తువులు దొరకక మండల ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఏది ఏమైనా ఈ తుఫానులు తమకు తప్పాలని మండల ప్రజలు కోరు కుంటున్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# మంత్రి అచ్చెన్నాయుడు వేధింపులు తాళలేకున్నాం

యెన్ని మన్మధరావు, యెన్ని మాధవరావు తదితరులు జననేత సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఆ తర్వాత పాదయాత్ర జర్జంగి చేరుకోగా జననేతను కలిసి స్థానిక హైస్కూల్ విద్యార్థులు తమ సమస్యలు వివరించారు. పాఠశాలలో కనీస వసతులు లేవని, ప్రహరీ లేకపోవడంతో పశువులకు నెలవుగా మారిందని, స్కూల్‌లో కంప్యూటర్లున్నా బోధించేవారు లేరని.. మరోవైపు సిబ్బంది కొరత కూడా ఉందని విపక్షనేతకు జర్జంగి హైస్కూల్ విద్యార్థులు విన్నవించారు. ఇక తమకు అర్హత ఉన్నా పింఛను ఇవ్వడం లేదని గ్రామంలో జననేతకు మహిళలు ఫిర్యాదు చేశారు. జన్మభూమి కమిటీల వల్లనే ఇదంతా జరుగుతోందని మహిళలు ఆరోపించారు. నాడు దివంగత మహానేత వైయస్సార్ హయాంలో తనకు పింఛను మంజూరైందని, కాగా నాలుగేళ్ల క్రితం తాను వైయస్సార్ కాంగ్రెస్‌కు ఓటు వేశానన్న కక్షతో పింఛను తొలగించారని వైయస్ జగన్ వద్ద 80 ఏళ్ల సీపాన ఆదిలక్ష్మి మొర పెట్టుకున్నారు. మరోవైపు ఇంటర్ విద్యార్థినిల భేటీ. మండల కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలతో పాటు, ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ఏర్పాటయ్యేలా చూడాలని జననేతకు విద్యార్థినిలు వినతిపత్రం సమర్పించారు. ఆ రూట్‌లో బస్సుల సక్రమంగా నడపడం లేదని, దీంతో వాటి కోసం ఎదురుచూడకుండా సైకిళ్లపై కాలేజీకి వెళ్తున్నామని పేర్కొన్నారు. అనంతరం అక్కయ్యవలస క్రాస్ మీదుగా కొత్తపేటకు చేరుకున్న వైయస్ జగన్‌కు గ్రామస్తుల అపూర్వ స్వాగతం పలికారు. జననేతను చూసేందుకు పెద్ద సంఖ్యలో మహిళలు, అభిమానులు తరలివచ్చారు. దారి పొడవునా బారులు తీరి స్వాగతించారు. ఆ తర్వాత కోటబొమ్మాళి చేరుకున్న వైయస్ జగన్. ఘన మండల కేంద్ర ప్రజలు స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేస్తూ ముందుకు కదిలి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మహానేత వైయస్సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైయస్ జగన్ పాల్గొన్నారు. మహానేత విగ్రహాన్ని స్థానిక నేతలతో ఆవిష్కరింపచేశారు. అనంతరం మహానేతకు రాజన్నబిడ్డ పూలతో నివాళులర్పించారు. గ్రామంలో పాదయాత్ర సందర్భంగా యలమంచిలి సర్పంచ్ అమ్ములమ్మ, వైస్ సర్పంచ్ ఫాల్గునమ్మతో పాటు, ఆ ఊరి ప్రజలు జననేతను కలిశారు. తాము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులం కావడంతో మంత్రి అచ్చెన్నాయుడు కక్ష సాధిస్తున్నారని వారు ఈ సందర్భంగా జననేతకు ఫిర్యాదు చేశారు. అన్ని అర్హతలున్నప్పటికీ 80కి పైగా పింఛన్లు తొలగించారని, రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని, ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వడం లేదని యలమంచిలి గ్రామస్తులు పేర్కొన్నారు. ఇదంతా మంత్రి కనుసన్నల్లోనే జరుగుతోందని వారంతా ఆరోపించారు. మరోవైపు యంకన్నపేటకు చెందిన శ్రీనుతో పాటు, ఆ గ్రామస్తులు కూడా పాదయాత్రలో వైయస్ జగన్‌ను కలిశారు. కోటబొమ్మాళిలో పాదయాత్ర అనంతరం శివారులోని శిబిరం వద్ద మధ్యాహ్న భోజనం కోసం వైయస్ జగన్ కొంతసేపు ఆగారు. ఇక అంతకు ముందు దారి పొడవునా జననేతను కలిసి సమస్యలు చెప్పుకున్న వివిధ వర్గాల ప్రజలు. తమ బిడ్డలను ఆశీర్వదించమని తల్లులు కోరారు. సెల్ఫీల కోసం మహిళలు, విద్యార్థినిలు ఆరాటపడ్డారు. వైయస్ జగన్‌తో కలిసి అడుగులు వేసిన రైతులు, మహిళలు, విద్యార్థులు. ఆయనకు స్వాగతం చెప్పేందుకు పలు చోట్ల ప్రజలు బారులు తీరారు. జననేతతో కరచాలనం కోసం పోటీ పడిన బస్సులు, ఇతర వాహనాల ప్రయాణికులు. ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరిస్తూ యాత్రలో ముందుకు వైయస్ జగన్ సాగారు.

# గెలుపు ఏకపక్షం కావాలి

నియోజకవర్గంలోనూ సెమీ క్రిస్మస్ వేడుకగా జరపాలని, ఈ నెల 30న 'జయహో బీసీ' విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మూడో కూటమికి ఉనికి లేదు..

5 రాష్ట్రాల్లో ఎక్కడా భాజపా గెలవలేక పోయిందని, 3 రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన విషయాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రస్తావించారు. రెండు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలే గెలిచాయని, దేశం మొత్తం మోదీ పాలనను తిరస్కరిస్తోందని వెల్లడించారు. ఏపీ మినహా అన్ని రాష్ట్రాల రైతుల్లో అశాంతి నెలకొందని, మైనారిటీల్లో అభద్రత పెరిగిందన్నారు. దేశంలో మూడో కూటమికి ఉనికే లేదని, అది భాజపాకి దొడ్డిదారిన మేలు చేయడమేనని అభిప్రాయపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని మేడ్చల్‌లో సోనియా చెప్పినందునే దాన్ని సాకుగా చూపి కేసీఆర్ సెంటిమెంట్ రెచ్చగొట్టారని చంద్రబాబు అన్నారు. తొలుత హోదాకు అంగీకరించిన తెరాస మళ్లీ అడ్డం తిరిగడాన్ని తప్పుపట్టారు.

తెలంగాణలో తెరాస గెలిస్తే.. ఇక్కడ ప్రతిపక్ష నేతలు సంబరాలు చేస్తుకుంటున్నారని, వైకాపా నేతలకు పండుగలా ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్‌కు ఎప్పుడు ఒవైసీ స్నేహితుడయ్యాడని ప్రశ్నించారు. వీళ్లకు స్వప్రయోజనాలే తప్ప, రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని విమర్శించారు.

# ఏపీలో ధృతరాష్ట్ర పాలన

ఏపీలో ధృతరాష్ట్ర పాలన సాగుతోందన్నారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, విభజన హామీల అమలుపై జనవరి 3, 4 తేదీల్లో ఢిల్లీలో మిలిటెంట్ తరహా పోరాటం చేపడుతున్నామని తెలిపారు. ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద హత్యాయత్నం జరిగితే కనీసం చంద్రబాబు ఫోన్ ద్వారానైనా పరామర్శించలేదంటే ఎలాంటి రాజకీయాలు ఏపీలో నడుస్తున్నాయో ప్రజలు గ్రహించాలన్నారు.

2019 లోక్‌సభ ఎన్నికలపై జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో చర్చ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు జ్ఞానభేరి పేరిట కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.. ఎవరికి జ్ఞానం అందించడానికి చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏడు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్‌లే లేరని వెల్లడించారు.

# మూడేళ్లలో సిరిసిల్లకు రైలు

ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

*తరతరాలుగా కేసీఆర్‌ను గుర్తుపెట్టుకునే విధంగా..*

రాష్ట్రంలో విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించుకున్నామని, తాగునీటి సమస్యను 95 శాతం పూర్తి చేశామని కేటీఆర్ చెప్పారు. వేసవిలోపు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణం చేయాలన్న సీఎం కేసీఆర్ తపనకు అనుగుణంగా కృషి చేస్తామని వివరించారు. రాబోయే ఆరు నెలల్లో ఎల్లారెడ్డి పేట, ముస్తాబాద్, గంభీరావుపేట, కోనరావుపేటతో పాటు సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లోని రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీటిని తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. సిరిసిల్ల జిల్లాలో మెట్ట ప్రాంతం రైతాంగం మొత్తం సీఎం కేసీఆర్ పేరును తరతరాలుగా గుర్తు పెట్టుకునే విధంగా ఆ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని చెప్పారు.

రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్ల ప్రజలే..

కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కేటీఆర్ అన్నారు. దేశంలో అతిచిన్న వయస్సు కలిగిన రాష్ట్రం తెలంగాణ చేసినప్పుడు మనమెందుకు చేయకూడదనే ఆలోచన ఇతర రాష్ట్రాల్లో మొదలైందన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ మాదిరిగా సంక్షేమ ఫలాలు అందాలనేది కేసీఆర్ ఆలోచన అని.. అందుకే గుణాత్మక మార్పు దిశగా ఆయన ప్రయత్నాలు సాగిస్తున్నారని చెప్పారు. తనకు జన్మనిచ్చింది కన్నతల్లే అయినా.. రాజకీయంగా జన్మనిచ్చింది మాత్రం సిరిసిల్ల ప్రజలని కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల ప్రజల అండ ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా తెరాసను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పర్యటిస్తూనే.. మరొకవైపు సిరిసిల్లను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు రాబోయే మూడేళ్లలో సిరిసిల్లలో రైలుకూత పెట్టిస్తానని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. నేతన్నలకు చేయాల్సింది చాలా ఉందని.. కార్మికున్ని యజమాని చేసే దిశగా కార్యక్రమాలు చేపడతామన్నారు. బీడీ కార్మికులకు నైపుణ్య శిక్షణ నిచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

# ఐటీ రంగంలో అద్భుత అవకాశాలు

ఉన్నారని చెప్పారు.

రాష్ట్ర విభజనకు ముందు ఐటీ అంతా హైదరాబాద్‌కే పరిమితమైందని, నవ్యాంధ్రలో ఐటీ కంపెనీల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపించామని అన్నారు. ఐటీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఎవరైనా ముందుకొచ్చి కనీసం 250 మందికి ఉద్యోగం కల్పిస్తే వారికి ఏడాది తర్వాత భూములిస్తామని తెలిపారు. ఐటీ రంగంలో అవకాశాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. నాలుగో పారిశ్రామిక విప్లవంలో కొత్త కొత్త టెక్నాలజీలు వస్తున్నాయని, వీటివల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భ ృతితో పాటు శిక్షణ కూడా ఇస్తున్నామని లోకేశ్ వెల్లడించారు.


# అసెంబ్లీ స్థానాల పెంపు సాధ్యం కాదు

అసెంబ్లీ స్థానాల పెంచాలని విభజన చట్టంలో పేర్కొన్నారు. ఏపీలో 175 నుంచి 225కు, 119 నుంచి 153కు పెంచాలని పొందుపరిచారు. మరోవైపు విభజన చట్టంలోని 12వ షెడ్యూల్ అంశాలన్నీ దాదాపు అమలులోకి తెచ్చామని కేంద్రం స్పష్టంచేసింది. ఈ మేరకు మరో ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానమిచ్చింది.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు

■ వజ్రకవచధారిగా దర్శనమిచ్చిన వేంకటేశ్వర స్వామి

■ గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం



విశాఖపట్నంః అల్లిపురం వేంకటేశ్వరమెట్టపై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ బలిగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ బలిగిరి ప్రసన్న వేంకటేశ్వర స్వామివారు భక్తులకు వజ్రకవచధారిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చనలు, అష్టోత్తరములు నిర్వహించి ధూప, దీప, నైవేద్యములతోపాటు శ్రీ స్వామివారికి మంత్ర పుష్పములు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వజ్రకవచధారిగా దర్శనమిచ్చిన శ్రీ బలిగిరి ప్రసన్న వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ఆలయ సిబ్బంది, స్థానికులు పరిసర ప్రాంతవాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. దాతల సహకారంతో వజ్రకవచాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

# పూర్ణామార్కెట్ - ఇసుకకొండ రహదారి నిర్మాణం సత్వరం పూర్తి చేయండి

- బీచ్ రోడ్డులో మురుగు ప్రవహించేలా చర్యలు చేపట్టండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్





విశాఖపట్నం: ఇసుకకొండ సత్యనారాయణస్వామి కోవెలకు పూర్ణామార్కెట్ నుండి చేపట్టిన రహదారి పనులను సత్వరం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటన సందర్భంగా బుధవారం రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. నిర్మాణం పనులు సంతృప్తికరంగా ఉన్నట్లు అభిప్రాయపడ్డారు. గోడల నిర్మాణం, రహదారి, టో వాల్ , పార్కింగ్ ఏర్పాట్లను సక్రమంగా నిర్మించాలని, విమర్శలకు తావులేకుండా చూడాలని కోరారు. పనుల వివరాలను యస్.ఇ వేణుగోపాల్ వివరించారు. పర్యటనలో ఇ.ఇ గణేష్‌కుమార్, డి.ఇ రమేష్, జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏసిపి సత్యనారాయణ, కాంట్రాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఆర్.కె.బీచ్ ప్రతిమ పేరడైజ్ వద్ద డ్రెయిన్ బ్లాక్ అయినందున మురుగు ప్రవహించేలా నిర్వహించే పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

కార్యక్రమంలో మూడవజోన్ ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, యస్.ఐ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమంపై నిర్విరామ కృషి అవసరం



విశాఖపట్నంః బాలల హక్కులు వారి సంక్షేమంపై సమాజంగాని, బాలల హక్కుల సంస్థల నిర్విరామ కృషి అవసరమని ఇపిడిసిఎల్, సిఆర్‌పిఎఫ్ ఛైర్‌పర్సన్, న్యాయ మూర్తి డి. ధర్మారావు అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఫోరం నూతనంగా జిల్లా న్యూరో సైకియార్టీ అడ్వైజరీ బోర్డు కన్వీనర్‌గా డాక్టర్ బి. రమేష్ బాబు, మహిళా కో-కన్వీనర్‌గా జి. సత్యవతి, కార్యదర్శిగా కె. ఎల్లయ్య, ఉపకార్యదర్శులుగా వై. రుక్మిణి, పాలకొల్లు శేఖర్‌లను రాష్ట్ర కార్య వర్గం నియమించింది.

దీనిని పురస్కరించుకుని ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం నేతృత్వంలో బుధవారం సీతమ్మధారలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న న్యాయమూర్తి ధర్మారావు ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలల హక్కులు, సంక్షేమం కోసం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం ఆధ్వర్యంలో రాష్ట్రంలో విశేష సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, సంస్థ ఎన్నో విజయలు సాధించిందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు విద్యార్థుల మానసిక సామర్థ్యాలపైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ తాము బాలల సమస్యలు ఎక్కడ ఉన్నా వాటికి స్పందించి వారికి అన్ని విధాలా తమవంతు సంస్థ తరపున సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. శకుంతల, జిల్లా అధ్యక్షుడు పి. సత్యకుమార్, ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, ప్రధాన కార్యదర్శి, జి.వి. కుమార్, సభ్యులు బి.ఎల్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో ఉండాలి

## సిఐ రేవతమ్మ



నాతవరంః విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలని నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ అన్నారు. బుధవారం మర్రిపాలెం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్‌ఫోన్ల వినియోగానికి విద్యార్థినులు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలిగి అంకిత భావంతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పూర్వం హాస్టల్ సదుపాయం లేక ఎన్నో అవస్థలు పడేవారని, ప్రస్తుతం ప్రభుత్వం అన్ని విధాలా విద్యావకాశాలు ఇస్తుందన్నారు. కావున విద్యార్థినులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

ఈ కార్య క్రమంలో నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సహోద్యోగి ట్రీట్‌మెంట్ నిమిత్తం రూ.2.73 లక్షలు వితరణ అబినందనీయం

## జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసిలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న డి.శంకరరావు కేన్సర్ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్నందున వైద్య ఖర్చుల నిమిత్తం తోటి ఉద్యోగులు రూ.2.73 లక్షలు పోగుచేసి చెక్కును అందజేయడం అభినందనీయమని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మంచిమనసుతో ఉద్యోగులు చేసిన వితరణతో త్వరగా శంకరరావు కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి, జెమ్స్ ప్రెసిడెంట్ యం.శాలివాహన, సెక్రటరీ శ్రీహరి, ట్రెజరర్ వి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన సహకార సంఘాల ఉద్యోగుల సమ్మె



రావికమతంః మండలంలో ప్రాధమిక సహకార సంఘాల సిబ్బంది చేపట్టిన సమ్మె బుధవారం మూడో రోజుకు చేరింది. ఫలితంగా కొత్తకోట, మేడివాడ, రావికమతం, చినపాచిల, ప్రాధమిక సహకార సంఘాలు మూతపడ్డాయి. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సిబ్బంది ఈ సమ్మె చేస్తున్నారు. ప్రాధమిక సహకార సంఘంలో పాల్గన్న సిబ్బందికి సీనియారిటీ ప్రాతిపదికన జిల్లా సహకార సంఘ సెంట్రల్ బ్యాంకులో రాత పరీక్షలు లేకుండా ఉద్యోగాలు కల్పించాలని, పదవీ విరమణ పరిమితి 58 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు పెంచాలన్న డిమాండ్‌తో ఈ నిరవధిక సమ్మె చేస్తున్నామని కొత్తకోట సహకార సంఘం ఉద్యోగులు తెలిపారు. అనంతరం డిసిసిబి మాజీ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవకు వినతిపత్రం అందజేశారు.

# పందుల స్వైరవిహారంతో ఇబ్బందులు

యలమంచిలి రూరల్ః పట్టణంలో నివాస ప్రాంతాల్లో సంచరించే పందులు పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల సముదాయాలు వద్ద పగలు, రాత్రి తేడా లేకుండా పందులు తిరగడం వల్ల ఎప్పుడు ఎలాంటి వ్యాధులు విజృంభిస్తాయో అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పందుల నిర్వాహకుల విషయంలో మున్సిపల్ ప్రజారోగ్యశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించకపోవడంతో విచ్చలవిడిగా పెంపకందార్లు విడిచిపెడుతున్నారని స్థానికులు అన్నారు.

ప్రధానంగా కొత్తపేట, యానాద్రికాలనీ, ధర్మవరం, కాకివానివీధుల్లో అధిక సంఖ్యలో పందులు తిరుగుతున్నాయన్నారు. వీటిని నివారించాలని పలువురు కోరుతున్నారు.



**జీవీఎంసీ 66వార్డు కొత్తపాలెంలో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన 5000 మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఏల్ఎ గణబాబు మరియు సంఘం అధ్యక్షుడు, సెక్రెటరీ పి రమేష్, ఎస్ రవి, వార్డు టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

# తుఫాన్ భాదితులను పరామర్శించిన కె.కె.రాజు



విశాఖపట్నం : పెథాయ్ తుఫాన్ కారణంగా విశాఖ ఉత్తర నియోజక వర్గం 35 వ వార్డు రాంజీ ఎస్టేట్ ఏరియాలో పెనుగాలికి చెట్లు పడి కమ్మల ఇల్లులు మరియు ఇంటి గోడ పడిపోయాయి. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు ఈ ప్రాంతానికి వెళ్లి బాధితులను పరామర్శించి వారికి అండగా ఉంటానని మాటిచ్చారు. బాధితులను పరామర్శించిన వారిలో వార్డు అధ్యక్షులు కట్టుమూరి. సతీష్, కె.చిన్నా,ఎస్.స్వామి,నాగేశ్వర రావు, సాయి,రాజు,బుల్లిబాబు వెళ్లారు.

# అవంతీ కళాశాలలో 'హుషార్' సినీనటులు

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాల లో హుషార్ సినిమా విజయోత్సవం సందర్భంగా సినీనటులు కె.తేజ, దినేష్ తేజ,అభినవ్ లు విద్యార్థులతో కలిసి డాన్స్ చేస్తూ డైలాగ్స్ తో కుర్రకారులను హల్ చల్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా ఉద్యోగంతో పాటు కళలు కూడా జీవితంలో బాగం కావాలని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ గణేష్ మాట్లాడుతూ విద్య తో పాటు విద్యార్ధులకు ఇలాంటి కళలు సంస్కృతిక కార్యక్రమాలు ద్వారా నాయకత్వ కళాత్మకతను పెంపొందించవచ్చని మరియు విద్యార్థులతో స్టేజ్ ఫియర్ ను తొలగించ వచ్చు అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం లో కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం.ప్రియాంక,మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, వైస్ ప్రేసిడేంట్ నందిష్,డైరెక్టర్ డాక్టర్ లు ఎ.చంద్రశేఖర్, వి.ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## ఆర్డీవో విశ్వేశ్వరరావు



నర్సీపట్నంః ఈనెల 23వ తేదీ జరిగే ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఇతర మంత్రుల పర్యటనను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని నర్సీపట్నం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఇతర మంత్రులు నర్సీపట్నం నియోజకవర్గంలోని చెట్టుపల్లి, వేములపూడి గ్రామాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. ఉదయం చెట్టుపల్లిలో అంగన్వాడీ భవనం ప్రారంభం, కాపు కళ్యాణ మండపం, సాగునీటి కాలువ, తాగునీటి పథకాలకు శంకుస్థాపనలు చేస్తారని, అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గంటారని చెప్పారు. మధ్యాహ్నం వేములపూడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాగునీటి పథకాలను ప్రారంభించి బహిరంగ సభలో పాల్గంటారన్నారు. రెండు గ్రామాల బహిరంగ సభలలో ఇళ్ల పట్టాలు, ఆదరణ పరికరాలు, చంద్రన్న భీమా చెక్కులను పంపిణీ చేస్తారని వివరించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రెండు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. వేదిక ఏర్పాట్లు, ప్రోటోకాల్, ఆహ్వానాలు, సభ ఏర్పాట్లను ఎటువంటి లోటు పాట్లు లేకుండా చేయాలని, కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిపి సుకల రమణమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రామస్వామి, నీటిపారుదల శాఖ డిఈ చిన్నయ్య నాయుడు, టౌన్ సిఐ ఎస్. సింహాద్రి నాయుడు, తహశీల్దార్ వివి.రమణ, సూపరింటెండెంట్ రమణబాబు, హౌసింగ్ ఏఈ నాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షలకు పరీక్ష ఫీజు గడువు ఈ నెల 25

భీమునిపట్నం : దక్షిణ భారత హిందీ ప్రచార సభ,చెన్నై వారు నిర్వహించుచున్న హిందీ పరీక్షల కు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 25 లోపు చెల్లించాలని ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రంగా మంజూరయింద అని అదేవిధంగా ప్రవేశ పరీక్ష నుండి ప్రవేశిక పరీక్ష వరకూ కె.జీ.బీ బాలికా విద్యాలయం పరీక్షా కేంద్రంగా మంజూరయింద అన్నారు. ఈ పరీక్షల కు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో క్లాసులు సెలవు దినాలలోను, ఆదివారం లలో రెండు విద్యా సంస్థలలో నిర్వహించబడుననీ ఆయన అన్నారు.

# తడిసిన వరిపై జాగ్రత్తలు పాటించాలి

నర్సీపట్నంః వర్షానికి తడిచిన వరి పనలకు సంబంధించి రైతులు కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే నష్టతీవ్రతను తగ్గించవచ్చునని నర్సీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు వి.మోహన్‌రావు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వరి కోతలు పూర్తి చేసి పొలం నుంచి తరలించకుండా వదిలేసిన వరిపనలు వర్షాలకు తడిసినట్లు అయితే తడిచిన వరి పనలను గట్లుపైన ఆరపెట్టాలన్నారు. సదరు పనలను కిందకి మీదకి తిప్పాలన్నారు. ఐదు శాతం ఉప్పు ద్రవణాన్ని మూడు రోజుల పాటు పనలపై చల్లాలన్నారు. లేకపోతే ధాన్యం మొలకెత్తుతుందన్నారు. రంగు మారే అవకాశం కూడా ఉందన్నారు. వీలైనంత త్వరగా నూర్పులు చేపట్టి గడ్డిని అరిబెట్టి గడ్డి మేలు వేసుకోవాలన్నారు. గడ్డిమేటు వేసుకొనేటప్పుడు రైతులు కళ్లుప్పను అక్కడక్కడ చల్లినట్లు అయితే గడ్డి పాడవకుండా ఉండటమే కాకుండా పశువులు ఇష్టంగా తింటాయన్నారు. చెరకు పట గాలులకు పడిపోతే నిలబెట్టుకోవాలని, పక్వానికి వచ్చిన తోట పడిపోతే వెంటనే గానుగు ఆడుకోవాలన్నారు. లేనియెడల చెరకు దిగుబడి, రసనాణ్యత తగ్గుతుందన్నారు. చెరకు తోటలో నీరు నిల్వ ఉన్నట్లు అయితే తక్షణమే తొలగించుకోవాలన్నారు.


# గృహనిర్మాణాల వేగవంతానికి చర్యలు

రోలుగుంటః గృహ నిర్మాణాలు వేగవంతానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు గృహనిర్మాణశాఖ డివిజన్ డిఈ లక్ష్మణమూర్తి తెలిపారు. స్థానిక గృహనిర్మాణశాఖ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలానికి పిఎంజిఎస్‌వై, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాల కింద మంజూరైన ఇళ్లు, నిర్మాణాల పురోగతిని వర్క్ ఇన్‌స్పెక్టర్‌లతో చర్చించారు. మండలానికి 2016 నుండి 2019 వరకు మూడు విడతలుగా 602 గృహాలు మంజూరు కాగా 46 నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. మరో 116 గృహాల నిర్మాణాలు వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు. పిఎంజిఎస్‌వై కింద 2016 నుంచి 2018 వరకూ రెండు విడతలుగా 602 మంజూరు కాగా, 461 పూర్తయ్యాయని చెప్పారు. ఈ నెలాఖరులోగా మిగిలిన గృహాలన్ని పూర్తికావాలని ఆదేశించారు.

# వెలుగు సిబ్బంది సమ్మెతో డ్వాక్రా సభ్యుల ఇబ్బందులు

కొయ్యూరుః సమస్యల పరిష్కారానికి 15 రోజులుగా వెలుగు సిబ్బంది సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. వెలుగు సిబ్బంది సమ్మె చేస్తున్న సమాచారం తెలియక పసుపు కుంకుమతో పాటు ఇతర నిధుల కోసం దూర ప్రాంతాల నుంచి డ్వాక్రా సభ్యులు కార్యాలయం వద్దకు వస్తున్నారు. కార్యాలయానికి తాళం వేసి ఉండటాన్ని చూసి నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఫోన్ సౌకర్యం లేకి గ్రామాలు మండలంలో 150కి పైగానే ఉన్నాయి. అక్కడ నుంచి నేరుగా ప్రజలు వెలుగు కార్యాలయానికి వస్తున్నారు. పసుపు కుంకుమ నగదు కొందరు,బ్యాంకు రుణాల సిపిలు లేదా ఏపిఎం కోసం మిగిలిన వారు వస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసాలతో వచ్చిన వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

# శంకరం గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : మండలంలోని శంకరంలో నిర్మించిన రాజీవ్ స్వగృహ హౌసింగ్ కోలనీని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ బుధవారం సందర్శించారు. మొత్తం 31 బ్లాకులుగా నిర్మించిన ఈ గృహాలను లబ్దిదారులకు ఈనెల 26 న అందజేయడం జరుగుతుందని, అందులోభాగంగా మంచినీరు విద్యుత్, రోడ్లు, కమ్యూనిటీ హాలు వంటివి శరవేగంతో నిర్మాణం జరుగుతున్నాయని, చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, బొడ్డేడ జోగినాయుడు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### సుదీర్ఘ తంతుకు వీడ్కోలు పలకాలి

మూడున్నర దశాబ్దాల కిందటి సిక్కుల ఊచకోత కేసు ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. 34 ఏండ్ల సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత బాధితులకు న్యాయం దక్కింది. కాంగ్రెస్ నేత సజ్జన్‌కుమార్‌కు ఢిల్లీ హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించటంతో సిక్కులకు ఉపశమనం కలిగినట్లయ్యింది. ఈ తీర్పు సందర్భంగా ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యానాలు గమనార్హమైనవి. 1984 నాటి సిక్కు లపై దాడి కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత సజ్జన్‌కుమార్ దోషేనని కోర్టు విస్పష్టంగా ప్రకటించటం తో పాటు, సజ్జన్‌కుమార్ తన జీవితకాలమంతా జైలులోనే గడుపాలని తీర్పునిచ్చింది. రాజ కీయ పలుకుబడి ఉన్నవారే మతం పేరిట హింసకు పాల్పడ్డారని పేర్కొనటంతో పాటు, సిక్కు వ్యతిరేక అల్లర్లను మానవత్వంపై జరిగిన నేరంగా పరిగణిస్తున్నామని కోర్టు పేర్కొన్నది. కేసును సీబీఐ విచారణ చేపట్టిన తర్వాతనే సాక్షులు నిర్భయంగా ముందుకొచ్చి న్యాయం కోసం నిల బడ్డారని చెప్పటం ద్వారా న్యాయ విచారణ ప్రక్రియలో జరిగిన తాత్సారాన్నీ, రాజకీయ పలు కుబడితో శిక్షల నుంచి తప్పించుకున్న తీరును తప్పుపట్టడం గమనార్హం. 1984లో నాటి ప్రధా ని ఇందిరాగాంధీ అంగరక్షకుల చేతిలోనే హత్య గావింపబడ్డ తర్వాత, ఘాతుకానికి పాల్పడ్డవారు ప్రత్యేక మతానికి చెందిన వారిగా పరిగణించి ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా మానవ హననం కొనసాగింది. నవంబర్ 1నుంచి 4 దాకా నాలుగు రోజులు జరిగిన దాడుల్లో దేశవ్యాప్తంగా 2,733 మంది హతులయ్యారు. దక్షిణ ఢిల్లీలోని పాలమ్ కాలనీలో ఐదుగురు సిక్కుల హత్యకేసు లో సజ్జన్‌కు శిక్ష విధిస్తూ కోర్టు తాజా తీర్పు ను ప్రకటించింది.

ఈ ముప్పై నాలుగేండ్లలో సిక్కులు న్యాయం కోసం చేసిన పోరాటంలో అనేక అవరోధాలను ఎదుర్కొన్నారు. రాజకీయ బలం కారణంగా న్యాయం దక్కకుండా దూరమవుతున్నా కొద్దీ మరింత పట్టుదలతో న్యాయపోరాటం చేశారు. హంతక మూకలు తన తండ్రిని సజీవంగా దహనం చేయటాన్ని నిర్‌ప్రీత్ కౌర్ ప్రత్యక్షంగా చూసింది. సజ్జన్‌కుమార్ ప్రత్యక్షంగా హంతక మూకలకు నాయకత్వం వహిస్తూ సిక్కులకు సహకరించే హిందువునైనా చంపేయండని ఆదే శించాడని పేర్కొంటూ కోర్టు ముందు వాం గ్మూలం ఇచ్చింది. అయినా స్థానిక ట్రయల్ కోర్టు ఐదేండ్ల క్రితం సజ్జన్ మినహా మిగతా ఐదుగురికి శిక్షలు విధించింది. తమకు న్యాయం దక్కలేదని, ప్రధాన నిందితులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని నిష్పాక్షిక విచారణ చేపట్టాలని బాధితులు కోరటంతో నానా వతి కమిషన్ సూచన మేరకు కేంద్రం సీబీఐ విచారణకు ఆదేశించింది. 2010లో విచారణ చేపట్టిన సీబీఐ ఆరు గురిపై చార్జిషీటు దాఖలు చేసింది. ఈ క్రమంలో గత నెలలో నాటి హత్యాకాండలో పాల్గొన్నారని అభియోగం ఎదుర్కొంటున్న వారిలో 88 మందికి ఐదేండ్ల జైలుశిక్ష , ఒకరికి మరణ శిక్ష విధించింది. ఢిల్లీ కోర్టు తాజా తీర్పుతో సజ్జన్ కుమార్‌కు యావజ్జీవ శిక్షపడటంతో ఆలస్యంగానైనా న్యాయం దక్కిందన్న భావన సిక్కుల్లో ఏర్పడ్డది. దీనిపై కూడా దోషులు పై కోర్టుకు అప్పీలుకు వెళ్లటానికి అవకాశం ఉన్నది. ఇప్పటికే దశాబ్దాలుగా శిక్షల నుంచి తప్పించుకు తిరుగుతున్నవారు, మరి కొంతకాలం స్వేచ్ఛగా బయట తిరిగే అవకాశం లేకపోలేదు. ఏదేమైనా ఈ తీర్పు సిక్కుల్లో ఇన్నేండ్లుగా ఏర్పడిన అభద్రత దూరం కావటానికి అవకాశం ఏర్పడింది. న్యాయ వ్యవస్థపై విశ్వసనీయత పెరుగటానికి దోహదం చేస్తుందనటంలో సందేహం లేదు.

బాధితులు న్యాయం పొందటంలో ఎదుర్కొంటున్న పరిస్థితులు జస్టిస్ డిలేడ్ ఈస్ జస్టిస్ డినైడ్ అన్న ఆంగ్ల సూక్తిని నిజం చేసేవిగా ఉండటం సమాజ శ్రేయస్సుకు మంచిది కాదు. సుదీర్ఘ విచారణ అనంతరం దోషులకు శిక్షలు పడటం ఇదే మొదటిది కాదు. అసోం, మణిపూర్, ఉత్త ర్రపదేశ్‌లో జరిగిన గోండి, ఘజియాబాద్, హాషింపురా ఘటనల్లో బాధితులు దశాబ్దాలుగా న్యాయం కోసం పోరాటం చేయాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలోంచే రాజకీయ నేతల అవినీతి, అక్రమాలపై సత్వర విచారణ చేపట్టేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలివ్వాల్సి వచ్చింది. నేర విచారణలో సాక్షులు అనేక సం దర్భాల్లో బెదిరింపులకు, వేధింపులకు గురవుతున్న దాఖలాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే సాక్షులకు రక్షణ కల్పిస్తూ, ఆదు కోవాల్సిన అవసరమున్నదని సుప్రీంకోర్టు రాష్ట్రాల హైకోర్టులకు ఈ మధ్యనే ఆదేశించింది. నేర విచారణ ఏండ్ల తరబడి కొనసాగటం వల్ల బాధితులకు న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా దేశంలో సుదీర్ఘ న్యాయవిచారణ తంతుకు వీడ్కోలు పలుకాలె. సత్వర విచారణ ద్వారానే బాధితుకు న్యాయం అందుతుంది. ఆ దిశగా దర్యాప్తు, విచారణ సంస్థలు సమన్వయంతో కృషిచేయాలి.

# అనాధలకు ఆప్తుడై....



విజయనగరం : తుఫాను తీరం దాటింది. ప్రధాన రోడ్లు అన్నీ నిర్లానుష్యం. అక్కడడక్కక బిచ్చగాళ్ళు ...పండుముదుసలులు. చీకట్లు కప్పుకున్న రాత్రి...చలి గజగజా ఒణికిస్తున్న ... కప్పుకునేందుకు అవకాశము లేదు. కడుపునింపుకునేందుకు ఆసరా లేదు. బాధితులను కేవలం తుఫానులోనో...ప్రకృతి వైపరీత్యాల్లోనో చూసే సమాజం నిత్యం దరిద్ర దర్శినమిస్తున్నా వారి ఆకలి చూపులకు అలవాటు పడి నడుస్తున్న జీవమున్న పంజరాల్లా వెళిపోతున్నారు. కనుగూడులు నల్లబడి...పెనుమాడులు చల్లబడి ఆరిన కుంపటిలా ఉన్న వారిని ఎవరుచూస్తారు? ఈ ప్రశ్న వేసుకునేందుకు ధైర్యం కావాలని అది ప్రేమతత్వమై ఉండాలి. అలాంటి చలిలో..మంగళవారం రాత్రి సుమారు 1.30గంటలకు ఒకమనసున్న మనిషిఆలోచనలో పడ్డాడు.తనకున్న దాంట్లో50 కంబళ్లు(దుప్పట్లు) కొన్నాడు. దారంటా తిరుగుతూ చలితో కట్టెలా బిగుసుకు పోయిన వారిని చూసి 'చలి'ంచాడు. తన దగ్గరున్న వాటిని వారికి కప్పాడు. వెళిపోదామంటే వారి బిక్కమొఖం అడ్డువచ్చింది. ప్రశ్నించాడు. ఆకలి...చలికన్నా వణుకుపుట్టిస్తున్నాది. దీనంగా..అన్నారు. దాంతో వెంటనే తాను నివసించే బాబామెట్ట కదిలాడు. గబగబా వంటచేశాడు. వేడివేడి బిర్యాని సిద్ధం చేశాడు. అందులో వారికి కావలసిన కొన్ని ఆహారపదార్థాలు జత చేసి మరలా వారిని దగ్గరకు వెళ్ళాడు. ఇక ఎవరూ రారన్న నిరాశలో ముడుచుకు పడుకున్న వారిని లేపాడు. వారికి వడ్డించిన విస్తరి అయ్యాడు. అతని పేరే డాక్టర్ ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్. స్థానిక ఏ.టి.కె. వృద్ధాశ్రమ నిర్వహకులు. వారికి దగ్గరుండి తినిపించాడు. ఒకరా? ఇద్దరా? అలా రాత్రి 3 గంటల వరకు తిరిగి తాను తెచ్చిన పదార్థాలు అయ్యాక ఇంటిముఖం పట్టాడు.



*విశాఖపట్నంలో స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 86వ జయంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఏ.ఐ.సి.సి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి , కేరళ మాజీముఖ్యమంత్రి ఉమేష్ చాందీ, రాష్ట్ర పి.సి.సి అధ్యక్షులు రఘువీరారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి డా..కిల్లి కృపారాణి, జె.డి.శీలం, ఏ.ఐ.సి.సి కార్యదర్శి కిష్టోపర్ తిలక్, మాజీ పార్లమెంటు సభ్యుడు కె.బాపిరాజు, పి.సి.సి ప్రధాన కార్యదర్శి డా. కిల్లి రామ్మోహనరావు, మాజీ శాసన మండలి సభ్యుడు పి.విశ్వప్రసాద్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకరి పద్మశ్రీ, ఉత్తరాంధ్ర జిల్లాల డి.సి.సి అధ్యక్షులు, యువజన, మహిళ విభాగాల అధ్యక్షులు పలువురు నేతలు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.*



# బాపట్ల అగ్రికల్చర్ కాలేజీ వద్ద తీవ్ర ఉద్రిక్తత

గుంటూరు: జిల్లాలోని బాపట్ల అగ్రికల్చర్ కాలేజీ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థులు ఆందోళకు దిగారు. కాలేజీ యాజమాన్యం తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తున్నారు. వారం రోజులుగా తమ సమస్యలు పరిష్కంచాలంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో తరగతులను బహిష్కరించిన విద్యార్థులు. విద్యార్థులతో యాజమాన్య చర్చలు విఫలం కావడంతో ఈ నెల 27 వరకు సెలవులు ప్రకటించిన కాలేజీ యాజమాన్యం. విద్యార్థులను హాస్టల్ నుంచి బలవంగతంగా ఖాళీ చేయిస్తున్నారు. తమ సమస్యలు తీర్చే వరకు తాము ఎక్కడికి వెళ్ళమని ప్రాంగణంలోనే ఆందోళనకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

## సమయం (కవి)

### జయహో సినారె

తెలుగు సాహితీ మాగాణీలో...
'సినారె' మీరు చేసిన సేద్యం
తెలుగు సాహితీ కళామ తల్లికి
కంఠాభరణమై శోభితం
'గజళ్ళు' 'ప్రపంచ పదులు'
గేయాలు - సినీమా పాటలు
ఒకటేమిటి అన్ని ప్రక్రియల్లోనూ...
సినారె మీ సాహితీ సేద్యం అద్భుతం
పద్యకవిగా - ప్రారంభించి
వచన కవితా హారాలు నేసిన
నిరంతర విద్యార్థి- కాలాన్ని బట్టి మారే...
కార్య సాధకుడు మీరే సినారె
సినారె మీరు దివంగతులైనా
మీ కీర్తి మా గుండెల్లో అజరామరం
మీ విశ్వంభర మా హృదయ మాగాణీలో
నిరంతరం జైకేతనం

...కవితా రచన
మహ్మద్ అబ్దుల్ అజీజ్

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : త్రయోదశి ఆ.2.57; కృత్తిక రా.2.04; మ.వ.2.07ల 3.43.


గురువారం 20-12-2018

**మేషం** : వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. క్రయ విక్రయ రంగాల లోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంత రంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాటపడవలసి వస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కానవస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయా ణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపా రస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగు తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. రాజకీయాల్లో వారికి తెలివి తేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవుతారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. నూతన అగ్రమెంట్లు వాయిదా వెయ్యండి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధికమవుతాయి. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహు మతులు అందజేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధి కారులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమ స్తాలకు ఒడి దుడుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

# రాష్ట్రంలో తొలిసారిగా అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్ సేవల ప్రారంభం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి : గుంటూరు సమగ్ర వైద్యశాలలో రెండు కొత్త భవనాల శంకుస్థాపనలు, మరోరెండు భవనాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ముఖ్యంగా రాష్ట్రంలో తొలిసారిగా అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్ సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ప్రధానంగా గుంటూరు సమగ్ర వైద్యశాలలో మాతాశిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం బ్లాకుకు, రోగి సహాయకుల విశ్రాంతి భవనానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. క్యాథ్ ల్యాబ్ సేవలను రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రప్రథ మంగా గుంటూరు వాసులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో క్యాథ్‌ల్యాబ్ సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. కోట్ల రూపాయిల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ క్యాథ్‌ల్యాబ్ సేవలను తొలుత గుంటూరులో ప్రారంభించగా, అనంతరం విశాఖ, విజయవాడ ప్రభుత్వాసుపత్రుల్లోనూ అందుబాటులోకి రానున్నారు. దక్షిణ భారతదేశంలో ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ లేని అత్యాధునిక న్యూ ఫ్లాట్ ప్యానెల్ డిజిటల్ క్యాథ్‌ల్యాబ్‌ను ఈ మూడు ఆస్పత్రుల్లో ఆరోగ్యశాఖ ఏర్పాటు చేస్తోంది. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో క్యాథ్‌ల్యాబ్ మిషన్ ఏర్పాటయింది. దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించి రాష్ట్రంలో క్యాథ్ ల్యాబ్ సేవలకు శుభారంభం పలికారు. మరో పది రోజుల్లో విశాఖపట్నంలో కూడా క్యాథ్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తేనున్నారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మాత్రం జనవరి నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్ రాకతో ప్రభుత్వాస్పత్రుల్లోనూ ప్రైవేటుకు దీటుగా గుండె సంబంధింత సేవలు లభించనున్నాయి. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో నిర్మాణం పూర్తి చేసుకుని నివాసయోగ్యానికి సిద్ధమైన వృద్ధ మహిళల వసతిగృహ భవనాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ప్రారంభించారు.



*విశాఖ పశ్చిమ నియోజకవర్గం 49వ వార్డు ప్రకాశ్ నగర్ మరియు 66వ వార్డు కొత్తపాలెం రామాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన విశాఖ నగర వైసిపి అధ్యక్షులు , మజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ విజయప్రసాద్ మళ్ళ తదితరులు*

# పూర్వవిద్యార్థులు సమావేశం నిర్వహణ


### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశం ఆదివారం ఉదయం జరిగింది. వైవిఎస్ మూర్తి ఆడిటోయంలో నిర్వహించిన సమావేశానికి వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు హజరయ్యారు. వర్సిటీకి పూర్వవిద్యార్థులు విభిన్న రూపాలలో సహకారం అందిస్తున్నారన్నారు. వర్సిటీ చదువుకున్న విద్యార్థులకు ఏకతాటిపైకి తీసుకువచ్చే దిశగా పూర్వవిద్యార్థుల సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలను ప్రధానం చేశారు. 1963-68 ఇంజనీరింగ్ చదివిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షులు పి.రామక్రిష్ణ, కార్యదర్శి ఏ.ఆర్ నౌషద్, డాక్టర్ పి.వి.ఆర్ రాయుడు, వై.వి రమణ మూర్తి, టి.సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# పుదుచ్చేరి రుణాన్ని కేంద్రం రద్దు చేయాలి

యానాం: కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి కేంద్ర నుంచి తీసుకున్న రూ. 4500 కోట్లు రుణాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేయాలని ముఖ్యమంత్రి వి. నారాయణసామి కోరారు. ఢిల్లీలో ఆర్థిక మంత్రి ఆరుణ్‌జెట్లీ, హెూంమంత్రి రాజనాద్‌సింగ్‌లను కలిసి పుదుచ్చేరి ఆర్థిక పరిస్థితిని వివరించారు. 7వ వేతన సంఘు సిఫారుసును అమలుచేస్తే పెంచిన సదరు వేతనాల మొత్తాన్ని ఇస్తామని, ఉద్యోగుల పించన్ బకాయిలు ఇస్తామని కేంద్ర ఇచ్చిన హామీమేరకు పై రెండు హామీలకు సంబంధించిన బకాయి రూ. 2400 కోట్లు విడుదల చేయాలని సిఎం, మంత్రులు కోరారు. పుదుచేర్చిరికి ఫైనాన్స్ కమీషన్‌లో సభ్యత్వ కల్పించాలని విజ్ఞప్తిచేశారు. జలవనరుల మంత్రి నితిన్ గడ్కారిని కలిసి కావేరి నదిపై కొత్తగా నిర్మిస్తున్న ప్రాజెక్టు నిలిపివేయాలని కోరుతూ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎ. నమ్మశివాయం, మల్లాడి క్రిష్ణారావు, వి.కందసామి, ఎంబహెచ్ఎఫ్ షాజహాన్, కమల్‌కన్నన్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాజాపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కె.హరి



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కెంగం హరి రామ ప్రసాద్ ను ఒబిసి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జగ్గారపు రాము నియమించినట్లు భాజాపా జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాల కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కెంగం హరి రామ ప్రసాద్ మాట్లాడుతూ తన పై ఉంచిన ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండ కృషి చేస్తు పార్టీ బలోపేతానికి చేయడానికి కృషి చేస్తానని, తనకి ఈ పదవి రావడానికి కారణం అయిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ ,జాతీయ నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య తదితరనాయకులు, కార్యకర్తలకు హరి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫల పుష్ప ప్రదర్శన పోటీలు

యానాం: ప్రతియేటా యానాంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫలపుష్ప ప్రదర్శనను పురస్కరించుకొని పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫ్లవర్‌షో కమిటీ చైర్మన్ దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. పెరటితోటల పెంపకం, గ్రామీణ పట్టణ విభాగాలలో ఉద్యానాల పెంపకం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు ఒక కేటగిరిలో, జనరల్ గ్రామీణ, పట్టణ ప్రాంతం ఒక విభాగంలో నిర్వహిస్తామన్నారు. రంగోలి పోటీలు మహిళలు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులు కళాశాల విద్యార్థులకు ఈ నెల 30న ఉదయం 8 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వంటల పోటీలు, చిరుధాన్యాలు పప్పు, నూనె వంటలు, పళ్ళు కూరగాయలు, వంటల విభాగాలలో జనవరి 6న జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామన్నారు. వివిధ రకాల పూల మొక్కలు, పుష్పలఅలంకరణ, వివిధ రకాల ఫలాలు, అరటిగెలలు, కొబ్బరి గెలలు, గుమ్మడి, ఆనప, బూడిదగుమ్మడి, ఇతర కూరగాయల ప్రదర్వన పోటీలు నిర్వహిస్తామని వివరించారు. దరఖాస్తులు ఈనెల 21 లోగా వ్యవసాయశాఖ కార్యాలయంలో అంద చేయాలన్నారు.

# పోలమాంబ అమ్మవారి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన పెదిరెడ్ల నానాజీ



మల్కాపురం: సమస్త మానవ కోటి సుఖసంతోషాలతో ఉండాలనే సంకల్పంతో శ్రీహరిపురం గుల్లలపాలెం కుంచమ్మకాలనీలో శ్రీ శ్రీ పోలమాంబఅమ్మవారి మార్గశిర పౌర్ణమి ఉత్సవాలకు చెందిన ఉత్సవ కర పత్రాన్ని విశాఖ పశ్చిమ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్డ నానాజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు చాలా మహిమగల అమ్మవారని, ఏటా ఇక్కడ ఉత్సవాలు జరుగుతుంటాయని అన్నారు. ఈ నెల 22వ తేదీన మార్గవిర పౌర్ణమి పురస్కరించుకుని ఉదయం 8గంటలకు యల్లమ్మజోగి, 9గంటలకు కలశ ప్రతిష్ఠ, 10గంటలకు చండీహెూమం, సాయంత్రం 5గంటలకు హెూయగుండం, 6గంట లకు 250 కలశాలతో 108 ఘటాలతో, శూలలతో అగ్నిగుండ ప్రదర్శన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు, అయ్యప్పస్వాములు, కనకమహలక్ష్మి మాలలు ధరించిన వారు పాల్గోనాలని సూచించారు.

# 49వ వార్డులో వైసిపి బూత్ స్థాయి సమావేశాలు

మల్కాపురం: జి.వి.ఎం.సి 49వ వార్డు ప్రకాశ్‌నగర్‌లోని పార్టీ కార్యలయంలో వైసిపి బూత్ స్దాయి కమిటీ సభ్యుల సమావేశం ఆ వార్డు అధ్యక్షుడు పిలకా రాంమ్మోహనరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండగా నియోజకవర్గంలోని ప్రతి బూత్ స్దాయి సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయ్యాలని, అలాగే తమ బూత్ పరిధిలోని 350 కుటుంబాలకు చెందిన ఓటర్లు సంతృప్త స్దాయిని పెంచే విదంగా ప్రతి కార్యకర్త పనిచేని మళ్ళ విజయప్రసాద్‌ను, జగన్మోహనరెడ్డిని గెలిపించే విధంగా పనిచేయ్యాలని అన్నారు. ఎన్నికల మ్యానిఫెష్టో నవరత్నాలను ప్రజలకు వివరిస్తు ఓటర్లును వైసిపి పార్టీ వైపు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మళ్ళ దనలత, ఎన్.వి రమణ, చిన్నారావు, రామిరెడ్డి, అనుదీప్, బల్ల లక్ష్మణరావు తదితరులు పాల్గోన్నారు.

# 46, 47 వార్డుల వైసిపి ఇంచార్జిగా దాడి సత్యనారాయణ నియామకం



మల్కాపురం: జి.వి.ఎం.సి 49వ వార్డుకు చెందిన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణకు 46, 47 వార్డుల వైసిపి ఇంచార్జిగా నియమిస్తున్నట్లు విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైసిపి అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ తెలిపారు. నగరంలోని సీతమ్మధార కార్యలయంలో జరిగిన సమావేశంలో దాడి సత్యనారాయణను ఇంచార్జిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజుశారు. గతంలో ఈ వార్డులలో మేయర్‌గా విశేష సేవలందించినందుకుగాను, అలాగే 46,47 వార్డులలో వైసిపి తిరిగి బలం పెంచుకోవడానికి తగిన నాయకుడు దాడి సత్య నారాయణ అనే ఉద్దేశ్యంతోలీ పదవిని ఇచ్చినట్టుగా వైసిపి శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. అనంతరం 47వ వార్డులో పుర్రి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలలో జరిగిన బూత్ స్దాయి కమిటీ సమావేశానికి ముఖ్య అతిదిగా దాడి సత్యనారాయణ హజరై పార్టీ గెలుపు కోసం పాటించవలసిన విధివిధానాలను బూత్ స్దాయి సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నిర్విరామ కృషి చేస్తానని, ప్రజల సంతృప్త స్దాయిని పెంచే విధంగా పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలా అనంత్, ధర్మాల అప్పారావు, పెంటారావు, సూర్యనారాయణ, సుందరరావు, అనిల్, సన్యాసిరావు, శివలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

# ఓట్ల గల్లంతుపై వైసిపి ఆందోళన



రోలుగుంట: కుసర్లపూడి గ్రామానికి చెందిన సుమారు వంద ఓట్లు గల్లంతు కావడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు ఆధ్వర్యంలో బుధవారం రోలుగుంట తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ గల్లంతైన ఓట్లపై విచారణ చేసి ఓట్లను మళ్లీ నమోదు చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ జాన్సన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గల్లంతైన ఓట్లను వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కుసర్లపూడి గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడే ఆర్.టి.సి కాంప్లెక్స్‌లో విద్యార్థులకు బస్సు పాస్‌లు

యలమంచిలి: యలమంచిలి ఆర్.టి.సి కాంప్లెక్స్‌లో నేడే విద్యార్థులకు బస్సు పాసులు ఇవ్వబడునని దీనిని అందరూ ఉపయోగించుకోవాలని ఏఐస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వై. అప్పలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అయన బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3:30 ని॥వరకు అనకాపల్లి, గాజువాక డిపోలకు సంబంధించి విధ్యార్థులకు పాసులు చేస్తారని దీనిని విధ్యార్థులందరూ, ప్రిన్స్‌పాల్స్ తదితరులు గమనించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఫ్యాక్షన్‌తో నష్టాలపై అవగాహన కల్పించాలి

అనంతపురం: ఫ్యాక్షన్ జోలికెళితే కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. గత పక్షం రోజుల్లో సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు తీసుకున్న చర్యలపై ఆయన మంగళవారం తన కార్యాలయంలో సమీక్షించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కారం చూపాలన్నారు. ఫ్యాక్షన్ జోలికెళితే భౌతికంగా, మానసికంగా, ఆర్థికంగా కుటుంబాలు చితికిపోతాయన్నారు.

# ఉపాధ్యాయులపై షోకాజ్ నోటీసులు సరికాదు

గొలుగొండ : గొలుగొండ మండలంలో పనిచేస్తున్న 48 మందికి బయోమెట్రిక్ సకాలంలో వేయలేదని జిల్లా విద్యాశాఖాదికారి షోకాజ్ నోటీషులు ఇవ్వడం సరికాదని, పాఠశాలలో ఉపాధ్యాయులు వేయాల్సిన హాజరు యంత్రాలు సరిగ్గా పనిచేయలేకపోవడం వలన, నెట్‌వర్క్ ఆదారిత యంత్రాలు కావున వాటికి నెట్‌వర్క్ అందకపోవడం, కొన్ని గ్రామాలు ఏజెన్సీకి సమీపాన కొండల ప్రాంతాల్లో ఉండుట వలన ఉపాద్యాయులు ఈ-హాజరు సమయానికి పడటంలేదు. కానీ ఇది ఉపాద్యాయుల తప్పిదంగా జిల్లా విద్యాశాఖాదికారి వారు బావించి ఇలా షోకాజ్ నోటీషులు ఇవ్వడం తగదని ఈ విషయాన్ని మండల పిఅర్‌టియు పక్షాన జిల్లా విద్యాశాఖాదికారి దృష్టికి తీసుకువెళతామని అద్యక్ష, ప్రదాన కార్యదర్శులు కెవి రమణ, ఎమ్ నాగేశ్వరావులు తెలిపారు. సకాలంలో యంత్రాలు సరిగ్గా పనిచేయుట లేకపోవుట వలన వచ్చే సమస్యలే తప్ప ఇది ఉపాద్యాయుల తప్పిదం కాదని ఇలా నోటీషులు జారీ చేయడం తగదన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. మూడు రోజుల యంత్రాలు సమయానికి అసలు పనిచెయ్యడం లేదని, ఇటువంటి యంత్రాలతో ఉపాద్యాయులు మానసిక ఆందోళన చెందుతున్నామని కొందరు ఉపాద్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం: ఫెతాయ్ తుఫాన్‌లో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకొని పంట నష్ట పరిహారం చెల్లించాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్నశీను) ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గుర్లమండలంలోని గుర్ల, గుజ్జింగవలస గ్రామాలలో తుఫాను బాధిత ప్రాంతాలలో ఆయన పర్యటించి నీట మునిగిన పంటచేలను చూచి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుండి వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తుఫాను వలన వరిపంటతో పాటు ప్రత్తి, మొక్క జొన్న , కూరగాయల పంటలు నీట మునిగాయన్నారు. బొప్పాయి, అరటి వంటి తోటలు నేలకూలి. రైతులకు తీరని నష్టం కలిగించిందన్నారు. నీట మునిగిన వరిచేలు ధాన్యం రంగుమారినందున రైతు నష్టపోకుండా తడిచిన రంగుమారిన ధాన్యంను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనాలిన ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా తీర ప్రాంతాలలోగల మత్స్యకారుల బోటులు గల్లంతయినందున జిల్లా యంత్రాంగం మత్స్యకారులను ఆదుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

వందలాది గొర్రెలు, మేకలు, పశువులు మృత్యుబారిన పడ్డాయని వాటి పెంపకం దారులను ఆదుకోవలసిన బాద్యత ప్రభుత్వంపై ఉందని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

తుఫాన్‌లో నష్టపోయిన రైతులకు, పండ్ల తోటల యజమానులకు, పశువుల పెంపకం దారులు, మత్స్య కారులకు నష్టపరిహారం అందేటట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై వత్తిడి తెస్తుందన్నారు. తుఫాన్ బాధిత ప్రాంతాలలో మజ్జి శ్రీనివాసరావుతో పాటు మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కె.వి.సూర్యనారాయణరాజు (పులిరాజు), డిసిఎం.ఎస్.చైర్మెన్ ఎస్.వి.రమణరాజు , మాజీ ఎం.పి.పి. అట్టాడ రామకృష్ణ,శీర అప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాశినాయుడు తదితరులు పర్యటించారు.



# కాంట్రాక్ట్ కార్మికుల భద్రత కమిషనర్‌దే బాధ్యత

## - ప్రభుత్వ నిర్ణయం



యలమంచిలి, రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు అభద్రతకు గురిచేసే జి.ఓ.నెం. 279 అమలు భాధ్యతపూర్తిగా కమిషనర్లకు అప్పగించి వాటి నిర్వాహణ ఇతర విషయలుపై రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయిలలో ఏఐటీయూసి ఇతర యూనియన్ కమిటి వేసారని 279 కాంట్రాక్టర్లు జీతాలు ఇచ్చే ధానికి పరిమితం చేసారని కార్మికులకు పూర్తి భధ్రత కల్పిస్తున్నామని ప్రభుత్వం జి.ఓ విడుదలచేయటంపై స్థానిక మున్సిపల్ కార్మికులు మిటింగ్‌లో ఏఐటీయుసి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ కార్మికుల బుధవారం మున్సిపల్ గేరేజవద్ద తేలిపారు. దినితో పాటు అర్హులైన పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు స్వంత ఇల్లు కల్పించే జి.ఓను కూడా ప్రభుత్వం విడుధల చేసిందని ఇది అంతా ఏఐటియుసి అధ్వర్యంలో పోరాడిన కార్మికుల విజయం అని ఏసుదాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్. వేంకటరమణ, డి. అధిమూర్తి, ఈ, చంధ్రరావు, వై. నూకరాజు, జి. రమణ తదితర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ డ్రైన్ ఆక్రమణతో మురుగునీరు పారుదలకు ఆటంకం



పిఠాపురం : పట్టణంలో భవన నిర్మాతలు మున్సిపాల్టీకి చెందిన డ్రైన్లను సైతం కబ్జాచేసేయడంతో జనజీవనానికి అవరోధం ఏర్పడుతుంది. తమ భవనాలను అన్ని హంగులతో నిర్మించుకునేందుకు మున్సిపల్ స్థలాలను సైతం ఆక్రమించడం, అచట అనధికారికంగా నిర్మాణాలు చేపట్టడం సర్వత్రా మామూలైపోయింది. వీధులు, రోడ్లు సైతం ఆక్రమించడం మున్సిపల్ అధికారులు తమ తమ పనులో బిజీగా వుండి శ్రద్ధకనబరచకపోవడం వల్ల ఆక్రమణలు జరిగిపోతున్నాయి. పట్టణంలో నిత్యం రద్దీగా వుండే ఉప్పాడ సెంటర్ బంగారమ్మరావిచెట్టు వెనుక వీధిలో డ్రైన్, రోడ్డు ఆక్రమణకు గురైంది. కెనరా బ్యాంకు ఏర్పాటుచేసిన భవనంకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో దీపాలు వెలిగేందుకు జనరేటర్ సరాసరి మున్సిపల్ డ్రైన్‌పైనే ఏర్పాటు చేశారు. డ్రైన్‌పై కాంక్రీటు రాళ్ళుతో డ్రైన్ కప్పివేసి, సిమెంట్ ఫ్లోరింగ్ చేయించి అచట జనరేటర్ అమర్చారు. దాని సమీపంలోనే భవనానికి విద్యుత్ సరఫరా కొరకు 3ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ భవనం ముందు వాహనాల పార్కింగ్ కొరకు కొంత స్థలాన్ని మిగిల్చి నిర్మాణాలు చేపట్టాల్సివుండగా మొత్తం స్థలంలో భవనం నిర్మించడం విశేషం. మున్సిపల్ నిబంధనల ప్రకారం మూడు అంతస్తులు నిర్మించాల్సివుండగా అదనంగా నాలుగవ అంతస్తు అనుమతిలేకుండా నిర్మించడం జరిగింది. దీనిపై స్పందించిన టౌన్‌ప్లానింగ్ అధికారి శేషగిరి మాట్లాడుతూ అనుమతిలేని నిర్మాణానికి బిపిఎస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా డ్రైన్ ఆక్రమణకు గురవ్వడం భారీ వర్షాలు సంబవించినప్పుడు వర్షపునీరు ప్రవహించేందుకు అవకాశంలేక మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం సర్వసాధారణమైపోయింది. అవకాశం దొరికితే తమ సొంతస్థలాల్లో నిర్మాణాలు చేపట్టి మున్సిపల్ స్థలాలను ఆక్రమించడంతో ప్రజలు అవస్తలను ఎదర్కొంటున్నారు.

### చర్యలు తీసుకుంటాం - మున్సిపల్ కమిషనర్

ఈ విషయం మున్సిపల్ కమీషనర్ జి.సృజన దృష్టికి తేగా తగిన చర్యలు గైగొంటామని తెలిపారు. అవసరమైతే ఆక్రమణలు తొలగించేందుకు తమ సిబ్బంది సిద్ధంగా వున్నారని వెల్లడించారు. ప్రతి ఒక్కరు రోడ్లు, డ్రైన్లు ఆక్రమిస్తే ప్రజాజీవనానికి అవరోధం ఏర్పడుతుందన్నారు.

### నోటీసులిస్తే ట్రాన్స్‌ఫార్మర్ తొలగిస్తాం - ఎలక్ట్రికల్ ఏడిఈ

ప్రస్తుతం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లలో భవన యజమాని స్థలం కేటాయిస్తే అచట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నామని పిఠాపురం ఎలక్ట్రికల్ ఏడిఈ తిరుమలరావు అన్నారు. డ్రైన్‌పై ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం విషయాన్ని ఏడిఈ దృష్టికి తేగా ఆయన స్పందిస్తూ మున్సిపల్ అధికారులు నోటీసులు ఇస్తే తక్షణం ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగిస్తామన్నారు. గతంలో నిర్మించడం జరిగి వుందవచ్చని, ప్రస్తుతం యజమాని స్థలంలోనే ట్రాన్స్‌ఫార్మర్‌లు ప్రహారీగోడ లోపల ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు.

# గ్రామాల్లో శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలి

కాజులూరు: తుఫాను ప్రభావిత గ్రామాల్లో ప్రభుత్వం శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని వైఎస్సార్ సిపి రామచంద్రపురం నియోజకవర్గం కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాసవేణు గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని తుపాను ప్రభావిత లోతట్టు గ్రామమైన పెద్దలంకలో వైసిపి నాయకులు పర్యటించి బాధితులను పరామర్శించారు. తుపాను వచ్చినప్పుడు అధికారులు వచ్చి హడావుడి చేసి వెళుతున్నారే తప్ప తమ గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై వేణు మాట్లాడుతూ తుఫాను ప్రభావిత గ్రామాల్లో రోడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తే ప్రకృతి వైపరీత్యాల సమయంలో వారు త్వరితగతిన సురక్షిత ప్రాంతాలకు చేరుకోగలుగుతారన్నారు. కాజులూరు మండలంలో ముగ్గురు మరణించారని వైసిపీ కో ఆర్డినేటర్ వేణు అన్నారు. వీరు చలితో మరిణించారని ఇది ప్రకృతి విపత్తు క్రిందకు వస్తుందని చనిపోయిన రెల్లివలస వీరమ్మ, పుణ్యమంతుల అప్పారావు, జంపన సుభద్రమ్మ కుటుంబాలకు ప్రభుత్వం రూ. ఐదు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి చంటి, పంపన శ్రీను, శేఖరు పోతురాజు బాబురావు, చర్ల శ్రీను, మాడికి రాంజీ తదితర్లు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో భాగంగా నాల్గవ విడతగా 15వ వార్డులో గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షుడు సర్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఇంటింటికీ వెళ్లి జగనన్న నవరత్నాలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లే, మైనారిటీ సెల్ నాయకుడు షరీఫ్, పి. అమ్మాజీ, పి. అజయ్‌రెడ్డి, కనకల ఈశ్వరరావు, లంకా శ్రీను, చిన్ని, విజయరెడ్డి, గోవింద రెడ్డి, ఎ.వి. రమణా రెడ్డి, ఎస్. ముకుందరావు, కె. కన్నా రెడ్డి, పి. పెదరాజు, బోని దేవ, పాశరపల్లి రాము, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ రావాలి

### మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి

విశాఖపట్నం : ద్రోణంరాజు సత్యన్నారాయణగారి 86 వ జయింతిసభలో , వైసీపీ అధినేత జగన్ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో అర్థంకావడం లేదని మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షంగా వైసీపీ విఫలమైందని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించడం లేదని, విభజన హామీలపై ప్రధాని మోదీ, చంద్రబాబు ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన దుయ్యబట్టారు. ఏపీకి న్యాయం జరగాలంటే రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ రావాలని కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఏ ముఖం పెట్టుకుని రాష్ట్రానికి మోదీ వస్తారని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నిలదీశారు. ప్రత్యేక హోదా భిక్ష కాదని ఏపీ ప్రజల హక్కని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఏపీకి హోదా వస్తుందని రఘువీరా చెప్పారు.ఈ మూడు జిల్లాలలో ఉన్న లోక్‌సభ,అస్లెంబ్లీ సీటులను కార్యకర్తలు, ప్రజలు గెలిపించుకోవాల్సిన తరుణం ఆసన్నమైనదని రఘువీరా హితవు పలికారు .

# పెథాయ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లను త్వరగా పూర్తి చేయండి

అమరావతి : పెథాయ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్డులు, కల్వర్ట్లు మర్మత్తులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఐటిడిఏ పివో డి.కే.బాలజీని గిరిజన సంక్షేమ, ప్రాధమిక ఆరోగ్య,కుటుంబ శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాయంలో పెథాయ్ తుఫాన్ ప్రభావం వల్ల అరకు నియోజకవర్గంలో జరిగిన నష్టంపై మంత్రి అధికారులతో చరవాణిలో మాట్లాడారు. తుఫాన్ ప్రభావం వల్ల రోడ్లు, కల్వర్ట్లు తో పాటు దెబ్బతిన్నపంటలు, చలి గాలులకు ప్రాణాలు కోల్పోయిన గిరిజనులు, పలుచోట్ల పశువులు మృతి చెందడంపై మంత్రి ఆర్ అండ్ బి,పంచాయితీరాజ్ , గిరిజన, వ్యవసాయ, పశు సంరక్షణ శాఖాధికారులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని మంత్రి శ్రావణ్ కుమార్ ఆదేశించారు. నియోజకవర్గంలో దెబ్బతిన్నా రోడ్లు, కల్వర్టుల నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పి.వో బాలాజీని ఆదేశించారు.



*వాల్తేరు డివిజన్ కమర్షియల్ మేనేజర్ జి సునీల్ కుమార్ గారికి...కలుషిత ఆహార పదార్థాల విక్రేతల పై తక్షణ చర్యలకు పూనుకోవాలని బుధవారం డి .ఆర్. ఎం ఆఫీస్‌లో లిఖితపూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు.*

# డాటాప్రో కంప్యూటర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ



విశాఖపట్నం: డాటాప్రో కంప్యూటర్ సంస్థ మరియు కాపుకార్పొరేషన్ ఆధ్వర్యంలో కాపు, తెలగ, బలిజ, బంటరి నిరుద్యోగ యువతీ యువకులకు కంప్యూటర్ కోర్సు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ నందు మూడు నెలలు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించుటకు బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ గణబాబు చేతుల మీదుగా పోస్టరు ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమంలో గణబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. డాటోప్రో సంస్థ డైరెక్టర్ మేడిది రాజశేఖర్ మాట్లాడుతూ 18 - 35 సంవత్సరా వయస్సు మద్యవారై పదవతరగతి పాసై మూడు నెలల శిక్షణకు కులదృవ పత్రంతో గోపాలపట్నం లేదా ఎన్ఎడి డాటాప్రో బ్రాంచిలలో సంప్రదించవలసిందిగా కోరుతున్నారు. శిక్షణాకాలంలో విద్యార్థులకు స్టైఫండ్ కూడా కార్పొరేషన్ ద్వారా పొందవచ్చును. ఈ కార్యక్రమంలో డాటాప్రో సిబ్బంది మరియు కాపు సంఘం నాయకులు గంద్రెడ్డి పెదబాబు, నార్నిపిన్ని సత్తిరాజు, కంపర సత్తిబాబు, గుల్లమజ్జి సుబ్రమణ్యం, బూర్ల నరసింగనాయుడు, నవీన్, కంపర కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూభాషాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

### - 23న సదస్సు, గజల్స్, కవి సమ్మేళనం - ఉర్దూ అకాడమి ఛైర్మన్ మహ్మద్ నౌమాన్



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉర్దూ భాషాభివృద్ధితో పాటు ముస్లింల సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమి ఛైర్మన్ మహ్మద్ నౌమాన్ చెప్పారు. బుధవారం ద్వారకానగర్‌లోని హోటల్ బుదిల్‌పార్క్‌లో వుడా మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్.ఎ.రహమాన్‌తో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో సంతోషకరమైన వాతావరణం ఉందని ఈ నేపథ్యంలో కోల్‌కత్తాకు చెందిన కళాకారులతో ఈనెల 23వ తేదీ సాయంత్రం ఆరుగంటలకు హోటల్ దసపల్లాలో గజల్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇది రాత్రి 9గంటల వరకూ కొనసాగుతుందని, ఆ తర్వాత రాత్రి 9:30నుండి అర్ధరాత్రి 1గంట వరకూ కవి సమ్మేళనం ఉంటుందని వెల్లడించారు. రాష్ట్ర విభజన అనంతరం ముస్లిం మైనార్టీల ఇబ్బందులను తెలుసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణ ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని తీసుకురాదలిచారని తెలియజేశారు. ఆరోజు ఉదయం 11గంటల నుండి హోటల్ బుదిల్‌పార్క్‌లో సదస్సును నిర్వహిస్తున్నామని దుబాయ్‌కి చెందిన ప్రముఖ రచయిత లాల్‌జాగీఫణీ రాసిన పర్వాజాకేదోహే పుస్తకాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. ఉర్దూభాషాభివృద్ధిపై ఈ సదస్సులో ప్రముఖంగా చర్చిస్తామని బెనారస్ యూనివర్శిటీకి చెందిన రాంమ్మోహన్‌పాటక్, మదన్‌మోహన్ మాలవ్య పత్రిక ఎడిటర్ గాంధీ, బీహార్ యూనివర్శిటీకి చెందిన చంద్రబోషన్ వంటి రచయితలు పాల్గొంటారని తెలిపారు.

ఓవైసీతో నష్టం లేదు: వచ్చే ఎన్నికల్లో హైదరాబాద్‌కు చెందిన సలావుద్దీన్ ఓవైసీ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేసినంతమాత్రాన తమకెటువంటి నష్టం ఉండదని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ మహ్మద్ నౌమాన్ అన్నారు. హైదరాబాద్‌లో గతిలేక ముస్లింలు ఎంఐఎంను గెలిపిస్తున్నారని ఇక్కడ ఆ పరిస్థితి లేదన్నారు. విజయవాడ వచ్చి తమకు గిఫ్ట్ ఇస్తామని ఓవైసీ పేర్కొనడం వెనుక బలమైన కారణమే ఉందని తమను గెలిపించడమే ఆయన ఉద్దేశ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయన్న ఉద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో స్నేహం చేశామని 29సార్లు ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు. దేశంలో బ్లాక్‌మని పెరిగిపోయిందని, చివరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కూడా న్యాయం కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్ చినరహమాన్, ప్రొఫెసర్ ఇగ్బాల్, చిష్టీబాబు, ఖాజా, నయీమున్నా, జఫ్రుల్లా, రహంతుల్లాబేగ్, జహారా, ఇస్మాయేల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యపై బాదుడు

బెళగావి : వైద్య విద్యా కోర్సులు మరింత భారం కానున్నాయి. శీతాకాల సమావేశాల నుంచి ప్రభుత్వం కుదుపు లాంటి కబురు పంపింది. ప్రభుత్వ వైద్య విద్యాలయాల్లో ఎంబీబీఎస్ రుసుములు దాదాపు మూడు రెట్లు పెంచుతున్నట్లు రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి డి.కె.శివకుమార్ సభకు స్పష్టం చేశారు. మంగళవారం వైద్య విద్యాలయాల నిర్వహణ భారంపై జరిగిన చర్చల్లో భాగంగా ఆయన రుసుముల పెంపుతో పాటు ప్రవాస భారతీయుల కోటా సీట్లను కూడా ప్రభుత్వమే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పెరిగిన ఫీజుల మేరకు ఎంబీబీఎస్ కోర్సుల రుసుము రూ.17 వేల నుంచి రూ.50 వేలు, పీజీ కోర్సుల రుసుము రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షలకు పెంచుతున్నట్లు వివరించారు. ప్రవాస భారతీయ కోటాలో సీట్ల భర్తీ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగి వాటితో కళాశాలల మౌలిక సదుపాయాలు, సిబ్బంది వేతనాలు పెంచే వీలుందన్నారు. ఇక 13 ఏళ్లుగా జాతీయ పింఛను విధానాన్ని (ఎన్‌పీఎస్) అమలు చేయలేదని ఎస్.వి.సంకనూరు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ వివరించారు. ప్రభుత్వ వైద్య విద్యాలయాల్లో 2006 తర్వాత నియమితులైన ఆచార్య లకు, సిబ్బందికి ఎన్‌పీఎస్‌ను అమలు చేయాలన్న ఆలోచన దశాబ్ద కాలంగా ఉందన్నారు.

ఇదే సందర్భంగా ఎమ్మెల్యే సోమణ్ణ నీట్(జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష) రాసిన విద్యార్థుల సమాచారం బహిర్గతం అవుతూ అక్రమాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది కుమ్మక్కై విద్యార్థుల కీలక సమాచారాన్ని సేకరించి తద్వారా సీట్ల అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

# ప్రిన్స్ జువెలరీకి బెస్ట్‌బ్రాండ్ లీడర్‌షిప్- 2018 అవార్డు



వడపళని : ప్రిన్స్ జువెలరీకి తమిళనాడు బెస్ట్ బ్రాండ్ లీడర్‌షిప్- 2018 అవార్డు దక్కింది. 1930లో ప్రారంభమైన ఈ సంస్థ జువెలరీ రంగంలో వినియోగదారులకు అనుగుణంగా పలు రకాల డిజైన్లు తయారుచేస్తూ ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది. మహిళలు ఇష్టపడే సంప్రదాయ బంగారు నగలు, అధునాతన మహిళలకు నచ్చే ఆధునిక డిజైన్లతో కూడిన నగలను ఈ సంస్థ తయారు చేస్తోంది. దక్షిణ భారత దేశంలో చెన్నైతోపాటు బెంగళూరు, త్రివేండ్రంలో షోరూములు ఉన్నాయన్నారు. ఫౌండర్ ప్రిన్సెసన్ జోస్, షీబా ప్రిన్‌స, జోసెఫ్ ప్రిన్స్, ఆంటోని ప్రిన్స్‌ల సారధ్యంలో నడుస్తోందని పేర్కొన్నారు. సంస్థకు ఈ నెల 11వ తేదీన తాజ్ క్లబ్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో తమిళనాడు బెస్ట్ బ్రాండ్ లీడర్‌షిప్- 2018 అవార్డు లభించిందని ప్రకటనలో పేర్కొన్నారు. తమ సంస్థకు ఇటువంటి పురస్కారం దక్కడం ఆనందంగా ఉందన్నారు.

# 15వ రోజుకు చేరిన వెలుగు ఉద్యోగుల సమ్మె... మోకాళ్ళపై నిరసన




కాకినాడ : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వస్తే వెలుగు ఉద్యోగులను క్రమబద్దీకరిస్తానని 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లిగూడెంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు.బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో నిరసనకారులు మోకాళ్ళపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం అయ్యి నాలుగున్నర ఏళ్ళుకావస్తున్నా ఇచ్చిన హామీని విస్మరించడం శోచనీయమన్నారు.చంద్రబాబు పదవీకాలం పూర్తి అవుతున్నా వెలుగు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపలేదని ఆవేదన వ్యక్తం చేసారు.తమ జీవితాలను అంధకారం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు.డిమాండ్ల సాధనకై వెలుగు ఉద్యోగులు చేపట్టిన సమ్మె 15రోజులకు చేరినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం చాలా బాధకరమన్నారు.చంద్రబాబు ఇచ్చిన హామీనెరవేర్చి తక్షణం వీరిని క్రమబద్దీకరించాలని డిమాండ్ చేసారు. గురువారం అమరావతిలో జరిగే శాసనసభలో తమ సమస్యలపై చర్చించి తమకు శుభవార్త తెలపాలని జెఎసి నాయకులుకోరారు.

ఈ నిరసన కార్యక్రమా నికి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో విఓఎలు శిభిరానికి చేరి తమ మద్దతు తెలిపారు. ఎంఎస్‌సీసీ ఎం.అప్పలనారాయణ, ఎల్ అన్న పూర్ణ, నిర్మల్ కుమార్, సిసిఎల్1 కె.శ్రీనివాసరావు, నాయుడు , ఎ.పుష్పలత, సీసీఎల్2 రవిరాజా, శ్రీనివాస్, సురేష్‌కుమార్,ఏపిఎంలెవల్3 త్రిమూర్తులు, రాజు, ఎల్ 4 అండ్5 హేమంత్, జనార్ధన రావు సిబ్బంది రమణ, అమరావతి, అశోక్ భరత్, అనీల్‌కుమార్ , అమీర్‌బాషా, పిఆర్ఓ కె.కేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సేవలు అభినందనీయం

### శాసనమండలి ఇన్‌చార్జ్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం



రావులపాలెం : పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తూ తమ సేవలను అందించడం అభినందనీయమని శాసనమండలి ఇన్‌చార్జ్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం స్థానిక మల్లిడి తిరపయ్యగారి వెంకటరెడ్డి కోఆపరేటివ్ సొసైటీ భవనం నందు నూతనంగా రావులపాలెం మండల మీడియా అసోసియేషన్ కార్యాలయంను శాసనమండలి ఇన్‌చార్జ్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా అధ్యక్షునిగా బిపిడి దత్తు, ఉపాధ్యక్షునిగా చెల్లుబోయిన ఉమా మహేశ్వరరావు, కార్యదర్శిగా గుత్తుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కొండేటి గంగాధర్, కోశాధికారిగా దొండపాటి నాగ సత్యనారాయణమూర్తి, సమన్వయకర్తగా జాలాది సహదేవుడు, సభ్యులుగా గంధ్రోతు దుర్గా సురేష్, కొడమర్తి నాగరాజు, కోనాల వెంకట్రావులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా సేవలందించడం అభినందనీయమని అన్నారు. అసోసియేషన్‌తో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిధులుగా మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు , కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ, జనసేన నాయకులు బండారు శ్రీనివాస్, సిఐ బొక్కా పెద్దిరాజు, మండల ప్రతిపక్ష నేత కుడుపూడి శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పడాల పాపిరెడ్డి, న్యూలుక్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు కె. యమున, మార్పు స్వచ్ఛంద సేవా సంస్థ మాకా రాజేంద్రన్, సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం పర్వత వర్ధనరావు, ప్రముఖ సీనియర్ ఇంద్రజాలకులు చింతా శ్యామ్ కుమార్, మంతెన రవిరాజు, తహశీల్దారు జి. వేంకటేశ్వరరాజు, ఎమ్‌పిడిఓ పి. జగదాంబ, ఈఓపిఆర్‌డి కె. వెంకటేశ్వరరావు, ఆర్ఐ బాలాజి, పలు సేవా సంస్థల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మజన్మల పుణ్యప్రదం
# అప్పన్న ఉత్తరద్వార దర్శనం

వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం





సింహాచలం : శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి కొలువైవున్న సింహగిరిపై వైకుంఠఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అప్పన్నస్వామి ఉత్తరద్వారంలో వైకుంఠ వాసునిగా శేషతల్ప వాహనంపై భక్తులుకు దర్శనం ఇచ్చారు. వైకుంఠ ద్వారంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు కుటుంబ సమేతం గా అప్పన్న స్వామిని దర్శించు కున్నారు.

ఈ ఉత్సవములో భాగాంగా స్వామి వారిని సుప్రభాతసేవతో మెల్కొలిపి. నిత్యా రాధనలు నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ, వేద మంత్రోచ్చారణల నడుమ బేడా తిరువీధి నిర్వహించారు.

అనంతరం మంగళ నీరాజనాలు సమర్పించి, ఉత్తరద్వారం నుండి దర్శనాన్ని పూసపాటి వంశీయులకు కల్పించారు . అనంతరం ఉత్తర రాజగోపురం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెదికపై శేషతల్ప వాహనంపై నుండి వైకుంఠ వాసునిగా దర్శనం ఇచ్చారు. ఉత్తర ద్వారంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యులైనారు. స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖుల్లో గజపతిరాజు, ప్రభుత్వ విప్ గణబాబు. ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, తదితరులు ఉన్నారు. వీరితో పాటుగా నృసింహ దీక్షాపరులు స్వామి దర్శనానికి భారీగా హాజరయ్యారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించు కొని సింహగిరిపై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సింహాచలం దేవస్థానం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం భారీ ఏర్పాట్లు చేసింది.





జననేత వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం, కోటబొమ్మాళి ప్రాంతంలో జగన్‌తో పాటు అడుగులో అడుగు వేస్తున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు.ఈ పాదయాత్రలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

# ఏసీబీ వలలో చిక్కిన సర్వేయర్ శామ్యూల్



దేవరాపల్లి :- భూమి సర్వే కోసం రైతు నుంచి లం చం డిమాండ్ చేసి ఏసిబి వలకి చిక్కిన దేవరాపల్లి మండల సర్వేయరు ఉదంతమిది. దీనికి సంబందించిన వివరాలిలావున్నాయి. దేవరాపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయరు గా పని చేస్తున్న ఎల్. శామ్యూల్ మండలంలో పెద్దనందిపల్లి గ్రామానికి చెందిన రైతు కోటను రామునాయుడు నుంచి 3 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులకు పట్టుబడ్డాడు .ఈ సందర్భంగా ఏసిబి డి ఎస్ పి కె . రామకృష్ణ ప్రసాద్, సి ఐ.గపూర్ విలేకరులతో మాట్లాడుతూ బాధితుడు రామునాయుడు తన తల్లి పేరున ఉన్న రెండు ఎకరాల భుమిని సెర్వే చేసి తన పేరున పాస్ బుక్ చేయాలని గత నెల 3 న దరఖాస్తు చేసుకు న్నారు. ఐతే అందుకు సర్వయర్ 6 వేలు లంచం అడిగాడని , తహసీల్దారుకు డబ్బులు ఇస్తే గాని సంతకం పెట్టారని సెర్వేయరు రైతుకు చెప్పడంతో 3 వేల రూపాయలకు ఇరువురి మధ్య ఒప్పందం కుదిరిందన్నారు.దీనితో రాంనాయుడు ఫిర్యాదు మేరకు సర్వయర్ ను రెడ్హ్యాండెడ్ గా పట్టుపడదన్నారు.అతనిపై కేసు నమోదు చేసి తమ అదుపులోకి తీసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిబి అధికారులు తెలిపారు.

# బీసీ గర్జనను విజయవంతం చేయండి

- బడుగులకు రాజ్యాధికారం జగనన్నతోనే సాధ్యం
- నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్



విశాఖ సిటీ : రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం కలిగిన బడుగు బలహీన వర్గాల వారి ఓట్లతో అందలమెక్కిన చంద్రబాబు నాయుడు అధికారాన్ని చేపట్టాక బీసీల అభ్యున్నతిని మరిచారని, టీడీపీ పాలనలో బీసీలకు ఏ రంగంలో చూసినా అన్యాయమే జరుగుతోందని విశాఖ నగర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ అన్నారు. వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు బీసీ గర్జనను నిర్వహించాలని తలపెట్టిన సందర్భంలో బుధవారం నగర పార్టీ కార్యాలయంలో విశాఖ నగర ముఖ్య నాయకులు, సమన్వయకర్తలతో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా మళ్ల మాట్లాడుతూ బీసీల ఆక్రందన పేరుతో జరుగుతున్న ఈ ర్యాలీలో ఉదయం ప్రారంభమౌతుందని, అందరూ ఎల్ఐసి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ ర్యాలీని ప్రారంభించి జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ముగుస్తుంది. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి పార్టీ ముఖ్య నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి నేడు జరగబోవు బీసీ గర్జనను విజయవంతం చేయాలని, ఇందుకు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల నుండి బీసీలు, నాయకులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కావాలన్నా, బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కావాలన్నా అది కేవలం జగనన్నతోనే సాధ్యమని మళ్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, పార్లమెంటరీ సమన్వయ కర్త ఎంవివి సత్యనారాయణ, సమన్వయకర్తలు కెకె రాజు (ఉత్తరం), వంశీకృష్ణ శ్రీనివాస్ (తూర్పు), డాక్టర్ పి.వి. రమణమూర్తి (దక్షిణం), టి. నాగిరెడ్డి (గాజువాక), అక్కరమాని విజయనిర్మల (భీమిలి), నగర మహిళాధ్యక్షురాలు గరికిన గౌరి, నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, యువజన రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ క్రికెటర్లలో ధోనీ 'ది బెస్ట్'

టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్

ముంబయి: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై మరో మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ప్రశంసల వర్షం కురిపించారు. భారతీయ క్రికెటర్లలో ధోనీ వంటి క్రికెటర్ లేడని కితాబిచ్చారు. మంగళవారం ఓ మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో కపిల్ దేవ్ మాట్లాడారు. 'ధోనీతో మీకున్న అనుభవాలేంటి?' అని మీడియా అడగ్గా కపిల్ దేవ్ ఈ విధంగా సమాధానం ఇచ్చారు. 'భారతీయ క్రికెట్ చరిత్రలో ఇంతవరకు వచ్చిన టీమిండియా క్రికెటర్లలో ధోనీ అత్యంత గొప్ప క్రికెటర్. 90 టెస్టులు ఆడిన తర్వాత ధోని హఠాత్తుగా రిటైర్‌మెంట్ ప్రకటించాడు. తొలుత ధోనీ నిర్ణయాన్ని నేను కూడా తప్పు పట్టాను. కానీ తన నిర్ణయంలో ఉన్న అంతరార్థం నాకు తర్వాత బోధపడింది. యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వాలన్న సదుద్దేశంతోనే ధోనీ టెస్టులకు దూరమయ్యాడు. తన నిర్ణయానికి నా జోహార్లు. కెప్టెన్సీ నుంచి ధోనీ దూరమయినా అతడిలో ఆ లక్షణాలు మాత్రం ఎక్కడికీ పోలేదు. అతడెలాంటి క్రికెటరో యావత్ క్రికెట్ అభిమాన లోకానికి తెలుసు. 2019 ప్రపంచకప్‌లో మరోసారి ధోనీని చూస్తానను కుంటు న్నాను. 2011లో ప్రపంచ కప్ సమరాన్ని ధోనీ అద్భుతంగా ముగించాడు. అతడి సలహాలు, సూచలను ఇప్పటికీ టీమిండియాకు ఎంతో అవసరం' అని చెప్పుకొచ్చాడు.

ANNAMALAI UNIVERSITY
Directorate of Distance Education
COURSES OFFERED
B.A., B.Com, BBA, BCA, B.Sc, M.A., M.Com, M.Sc, B.Lisc, M.Lisc,
PG - MBA, MCA, Diploma, PG.Diploma,
Computer Science and IT Courses,
Industrial Safety, Lateral entry programs
UG & PG Discontinue Students
Direct Eligible Final Year
9603485698, 6281490615

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# కబ్జాల రాబందు.. ఎమ్మెల్యే గోవిందు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షల్లో 8 వ రోజైన బుధవారం ఆయన రైతులతో కలిసి ఆ గ్రామం నుంచి అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ఆ గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దీనిలో భాగంగా అనకాపల్లి నాలుగు రోడ్ల కూడలిలో రైతులు, జనసేన నాయకులు మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తదుపరి కార్యాలయ ఏఓ కు వినతిపత్రం అందజేశారు. ఇదిలా ఉండగా శాంతియుతంగా జరుగుతున్న నిరసనలోకి పోలీసులు చొరబడి అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో జనసేన సీతారాంకు టౌన్ ఎస్ఐ ప్రసాదరావు మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. తర్వాత పోలీసులు వెనక్కి తగ్గిన నేపథ్యంలో సీతారాం కూడా జనసేన కార్యకర్తలను సముదాయించి అక్కడి నుంచి బయలుదేరారు. దీనికి ముందు సీతారాం మీడియాతో మాట్లాడుతూ రైతులకు పరిహారం ఇచ్చే వరకు ఆందోళన ఆగదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పీలా గోవింద కబ్జాల రాబందులా తయారయ్యారని అన్నారు.

సంపతిపురం మాజీ సర్పంచ్ నంబారు శ్రీను తో కలిసి నకిలీ లబ్ధిదారుల జాబితా తయారు చేసి కోట్ల రూపాయలు కాజేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. న్యాయం కోసం ఎన్ని రోజులైనా పోరాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సెజ్ కాలనీలో రావాలి జగన్.. కావాలి జగన్..

## కన్నబాబుకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

అచ్యుతాపురం: రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసి జగన్ ముఖ్యమంత్రి అవుతారని యలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) అన్నారు . బుధవారం ఆయన రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో వైసిపి యువనాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ (తేజ) తో కలిసి సెజ్ కాలనిలో ఇంటింటికీ తిరిగి నవరత్నాల పతకాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? చంద్రబాబుకు గుణపాఠం చెబుదామా? అని ఎదురు చూస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ సీపీ రూరల్ యువజన అధ్యక్షుడు లాలం రాంబాబు (రాము) ,వైఎస్సార్ సీపీ నాయకులు నర్మాల కుమార్ , ద్వారపురెడ్డి బాబ్జి, దేశంశెట్టి శంకర్, వాసుపల్లి శ్రీనివాసరావు, పోలవరపు పారునాయుడు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com